సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 8, నవంబర్ 2024 8 పేజీలు





# మన్యంలో మాణిక్యం

- అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న ఆదివాసీ బిడ్డ
- రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం
- ఒలింపిక్స్ లో పతకమే లక్ష్యం
- మన్యానికి వన్నె తెచ్చిన క్రీడాకారిణి









- కన్నవారు కాదనలేదు... అత్తింటి వారు సహకరించారు...
- భర్త అండగా నిలిచాడు.... తోబుట్టువులు తోడుగా తోడ్పడ్డారు...
- ఆమెకు స్ఫూర్తి ఓ వృద్ధురాలు దీనస్థితి
- యాచించి మరీ... అనాథల కడుపు నింపుతోన్న అమ్మ...!
- 'రేవంతన్న" సాయం మరువలేనిది

# అమ్మగా నిలిచిన ఆరిఫా రోష్ని ఆశ్రమం



వివరాలు 4లో..

అడిగితే అమ్మయినా అన్నం పెట్టదంటారు... కానీ ఈ అమ్మ... ఎవరూ చేయి చాచకుండానే చేయూతనిస్తూ... అందరికీ అమ్మయింది... ఆమె పేరు షహనాజ్ బేగం. ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులు మిన్న... ఎదుటి వ్యక్తి కష్టాల్లో ఉంటే... సెల్ఫీలు తీసుకొని సంతోషించే రోజులివి... రోడ్డుపై ప్రమాదం జరిగి ప్రాణం కోసం పరితపించే వ్యక్తి వీడియో స్నేహితులతో పంచుకునే అమానవీయ లోకమిది. కానీ ఆమె తోటి వారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే పక్కన పెట్టింది. కష్టాల్లో ఉన్న వారిని వెతికి మరీ సాయమందించిన అమ్మ మనసు ఆమెది. ఎందరో అభాగ్యులను అక్కున చేర్చుకుంది... పేదల సంరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసింది. మానవత్వం, దయాగుణం, శాంతి సహాయానికి మారు పేరు షహనాజ్ బేగం. కష్టాలన్నీ ఎదుర్కొన్న కన్నీరును దిగమింగాను... అనాధలకు సేవ చేయాలని ముందుకు సాగాను... కన్నవారికి కడుపునిండా అన్నం పెట్టే వారు కరువయ్యారని భావించాను. ఓ వృద్ధురాలు దీనావస్థను చూసి ఈ ఆలోచన వచ్చిందని, వృద్ధులకు అనాధలకు ఓ ఆశ్రమం కల్పించానని "సూర్య" పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన మనోభావాలను పంచుకున్నారు. సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను అసహ్యించుకుంటున్నారు.

అశ్వాపురం, సూర్య ( మేజర్ న్యూస్)



## ప్రజా పాలన కాదు దోపిడీ పాలన

- అటుకెక్కిన ఆరు గ్యారంటీలు
- ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు
- మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నది ప్రజా పాలన కాదని దోపిడీ పాలనని పినపాక, ఇల్లందు మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, బానోత్ హరిప్రియ నాయక్ విమర్శించారు. కార్యకర్తలను ఉత్తేజపరిచే కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మండలంలోని ముఖ్య నాయకులు తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

2లో

## నాణ్యమైన మంచి ధర కోసం పత్తి పంట కోత

తేతలో తీసుకోవాల్సిన మెళకువలు



6లో



## అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- డిప్యూటీ సీఎంకు అడుగడుగునా జననీరాజనం
- మల్లు భట్టి విక్రమార్కను గజమాల తో స్వాగతించిన కాంగ్రెస్ నాయకులు
- హారతితో ఘన స్వాగతం పలికిన మహిళలు

6లో



## ఇంటి వైపుకు దూసుకెళ్లిన డిసిమ్ వ్యాన్



- తప్పిన పెను ప్రమాదం
- స్వల్ప గాయాలతో బయటపడ్డ బాలుడు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి మండలంలో డిసిమ్ వైన్ బీభత్సం సృష్టించింది. పెనుబల్లి మండలం వియం బంజర్ ఎస్సీ కాలనీ వద్ద జాతీయ రహదార పక్కనే ఉన్న శిరసాని సుధాకర్ కి చెందిన ఇంటి ఆవరణంలోకి అదుపు తప్పి లోడుతో ఉన్న డిసిమ్ వ్యాన్ దూసుకెళ్లింది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాదు నుండి విశాఖపట్నం కి లోడుతో వెళుతున్న వ్యాను గురువారం ఉదయం 7 గంటల సమయంలో అతివేగంగా దూసుకొచ్చింది. వ్యను బీభత్సంతో ఇంటి ముందు భాగంలోని గచ్చు, ఇంటిలోకి వెళ్లేందుకు డ్రైనేజీ పై నిర్మించిన కాంక్రీట్ కల్వర్ట్ పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

2లో

# మన్యంలో మాణిక్యం





**చర్ల, సూర్య ( మేజర్ న్యూస్)–** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామానికి చెందిన గిరిపుత్రిక క్రీడల్లో రాణిస్తూ మన్యానికే వన్నెతెస్తుంది. అథ్లెటిక్స్ లో బంగారు పతకం సాధించి దేశ ఖ్యాతిని ఇనుముడింపజేయడమే లక్ష్యంగా దూసుకుపోతుంది. చర్ల మండలంలోని మారుమూల గ్రామమైన ఉయ్యాలవమడుగు గ్రామానికి చెందిన మడకం శంకర్, అన్నపూర్ణ ల కుమార్తె శ్రీవిద్య చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టూరిజం, హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు ప్రథమ సంవత్సరం చదువుతుంది. క్రీడలపట్ల శ్రీవిద్య ఎనలేని ఆసక్తి కనబరుస్తుండడంతో తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించారు. కోచ్ జన్ను గిరి ప్రసాద్ ఇచ్చిన తర్ఫీదు వల్ల జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, సౌత్ జోనల్ స్టేట్ మీట్ అథ్లెటిక్స్ పోటీలలో లాంగ్ జంప్ హర్డిల్స్ విభాగంలో రాణించి పలు పతకాలు సాధించింది. హర్డిల్స్ లో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించి ప్రస్తుతం హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమవుతుంది. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి ఒలింపిక్స్ లో పాల్గొని పతకం సాధించి దేశ ఖ్యాతిని నలుదిశలా చాటాలనేదే తన ఆశయమని శ్రీవిద్య తెలిపింది.

### శ్రీవిద్య పై ప్రశంసల జల్లు

ఏజెన్సీ ప్రాంతానికి వన్నె తెచ్చిన శ్రీవిద్య ను చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజువర్మ బుధవారం ఘనంగా సత్కరించారు. ఆమె మరిన్ని పతకాలు సాధించి తల్లిదండ్రులకు, తన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నరేందర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అథ్లెట్ శ్రీవిద్యను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరేందర్ మాట్లాడుతూ పతకాల వేటలో మొక్కవోని దీక్షతో ముందుకు దూసుకుపోతున్న శ్రీవిద్య తమ విద్యార్థిని కావడం తమకు గర్వకారణంగా ఉన్నదని, జాతీయ స్థాయిలో ఒరిస్సాలో జరగనున్న పోటీలలో బంగారు పతకం సాధించాలని తామంతా మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు. ఆమెను ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులందరూ శ్రీవిద్య ను స్ఫూర్తిగా తీసుకుని విజయాన్ని సాధించే దిశగా ముందడుగు వేయాలని కోరారు.

# ఇంటి వైపుకు దూసుకెళ్లిన డిసిఎమ్ వ్యాన్

మొదటి పేజీ తరువాయి



ఇంటి ఆవరణంలో నీటి తొట్టి వద్ద బ్రెష్ చేసుకుంటున్న శిరసాని యశ్వత్ (7)కల్వర్ట్ రాళ్లు తగిలి గాయాలు అయ్యాయి. ప్రమాద సమయానికి కొన్ని క్షణాల ముందు ఇంటి పనులు ముగించుకొని లోపలి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. గాయపడిన బాలుడిని పెనుబల్లి ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. వ్యను డ్రైవర్ మద్యం మత్తులో లారిని నడపడం వలన ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాద స్థలికి వియం బంజర్ పోలీసులు చేరుకొని డ్రైవర్ అదుపులోకి తీసుకొని లారిని పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ ఘటనపై వివిఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో బాలుడి తల్లి ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ కె. వెంకటేష్ విచారణ చేపట్టారు.

# బీజేపీ క్రియాశీల సభ్యత్వాలలో ముందు వరుసలో ఉండాలి : పొనిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణంలోని శివనగర్ లోని శివ నగర్ ఫంక్షన్ హాల్ నందు బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి ముఖ్య నాయకులు ,ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమం లో పట్టణ , మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు కార్యకర్తల కష్టానికి విలువ ఇచ్చే ఏకైక రాజకీయ పార్టీ బీజేపీ నే అని బీజేపీ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు ఉంటాయి అని అన్నారు. పూర్తి ఏజెన్సీ ప్రాంతం,అడవులు, విప్లవ భావజాలాలు పూర్తి స్థాయి లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వున్న ఈ జిల్లా లో బీజేపీ పార్టీ సెల్ ఫోన్ %యూ% తో దాదాపు అరవై వేల సభ్యత్వాలకు చేరువగా ఈ జిల్లా ఉంది అంటే అది ఈ జిల్లా బీజేపీ కుటుంబ సభ్యుల కష్ట ఫలితమే అని అన్నారు.ఏ రాజకీయ పార్టీ కి లేని నిజమైన సంస్థాగత నిర్మాణం పటిష్టమైన కార్యకర్తలు కలిగిన పార్టీ బీజేపీ అని అన్నారు. గత రెండు నెలల నుండి పార్టీ సభ్యత్వాల కోసం కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపినారు. మిగిలిన రాజకీయ పార్టీల లాగ వ్యక్తుల కోసం కాకుండా ఈ దేశ అభివృద్ధి కోసం పార్టీ సిద్ధాంతాల కోసం పని చేసే కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని అన్నారు.ఈ రాష్ట్రము లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపియ్యడానికి ప్రజలు సిద్ధంగా వున్నారు దానికి ఉదాహరణే బీజేపీ సభ్యత్వాల విషయం లో ప్రజలు చూపే ఆదరణ అని అన్నారు. రాబోవు కాలం లో ఈ తెలంగాణ రాష్ట్రము లో కూడ కచ్చితంగా బీజేపీ ప్రభుత్వమే ఏర్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు గొడుగు శ్రీధర్(కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు),మాలోత్ గాంధీ నాయక్ (లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు),భూక్యా రాజేష్ (సుజాత నగర్ మండల అధ్యక్షులు),పోలుజు క్రాంతి (పాల్వంచ మండల అధ్యక్షులు),బండారు చంద్రశేఖర్ (అశ్వాపురం మండల అధ్యక్షులు),గుగులోత్ శంకర్ (ములకలపల్లి మండల అధ్యక్షులు),బాలకిరణ్ (అనపరెడ్డిపల్లి మండల అధ్యక్షులు),లక్కాకుల ప్రశాంత్ (దమ్మపేట మండల అధ్యక్షులు ),ధరావత్ బాలాజీ నాయక్ (టేకులపల్లి మండల అధ్యక్షులు ),గంధం ప్రసాద్ గౌడ్ (పాల్వంచ పట్టణ మాజీ అధ్యక్షులు,కటికల రంజిత్(ఎస్సి మోర్చ రాష్ట్ర నాయకులు ),మాదారపు లక్ష్మణ్,ప్రశాంత్,నందిగం వెంకటరమణ,బత్తుల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు – దోపిడీ పాలన

మొదటి పేజీ తరువాయి



ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ వాటిని అమలు పరచకుండా కాలయాపన చేస్తున్నారని,ఏ గ్యారెంటీ ఎప్పుడు అమలు అవుతుందో తెలియక ప్రజలు తికమక పడుతున్నారని అన్నారు. రైతుబంధు, రుణమాఫీ లాంటి పథకాలను పూర్తిస్థాయిలో అమలు పరచకుండా రైతులను మోసం చేశారని, వరి ధాన్యంపై బోనస్ ఇస్తామని వాగ్దానం చేసి ఆ మాటే మరిచారని, మళ్లీ ఈ మధ్య కాలంలో ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్తగా సర్వేలంటూ మరో తెరను లేపారని విమర్శించారు. ప్రజలంతా ఐక్యమై కర్రు కాల్చి వాత పెడితేనే తప్ప ఈ ప్రభుత్వానికి బుద్ధి రాదని విమర్శించారు. అక్రమ కేసులు గుణయించి వేధింపులకు గురిచేసిన ఇప్పటివరకు టిఆర్ఎస్ కార్యకర్తలు సంశమనం పాటిస్తున్నారని, అధికారులు సైతం మంత్రుల చేతుల్లో కీలుబొమ్మలా తయారై ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ఎమ్మెల్యేకు ఒక వేలు ముద్ర తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన పథకాలన్నీ పూర్తి చేయాలని, నిధులను వేరే వైపు మళ్లించి దుర్వినియోగం చేస్తే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. నియోజకవర్గంలోని టిఆర్ఎస్ కార్యకర్తలు వేధింపులకు భయపడవద్దని, జిల్లా పార్టీకి తెలియజేస్తే వెంటనే వచ్చి వారికి అండగా నిలుస్తామని అన్నారు. ఇల్లందు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లక్కినేని సురేందర్, దేవీలాల్, ఎలమద్ది రవి, ఖమ్మంపాటి రేణుక,వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ దాశ్యం ప్రమోద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఘాజి, సుభాష్ నగర్ మాజీ సర్పంచ్, వల్లాల మంగమ్మ, రైతు సమన్వయ కన్వీనర్ పూనం కమల, ఇల్లందు మండలం ఇంచార్జ్ యులమంది రవి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన అజ్మీర్ బావు సింగ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ తాండ్ర నాగరాజు, భూక్య సురేష్, చిన్నారి, హుస్సేన్,నారాయణ,రవి, బానోత్ రమేష్, రాగబోయిన గూడెం, మాజీ ఉపసర్పంచ్ ఈసం రమేష్, లస్కర్, కాంతారావు, నిట్ట భాస్కరరావు, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మర వరప్రసాద్,ప్రధాన కార్యదర్శి బోడ బాలు, టేకులపల్లి మండల నాయకులు చీమల సత్యనారాయణ,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు.అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్,సాతల హరికృష్ణ,కాసాని హరిప్రసాద్ యాదవ్, నెమలి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...

### ఏర్పాట్లను పరిశీలించి, ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఈనెల 18, 19, 20 తేదీల్లో జరిగే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం విజయవంతం చేయాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. గురువారం ఆయన కళాశాలలో జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన రాజ్యా స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శిని 2024- 25, (జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన) ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శన అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో జరగటం ఎంతో



అభినందనీయమైన విషయమని, ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేస్తున్నారని వారందరికీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖామంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్డు భవనాల- సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ- గృహ నిర్మాణ - ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కోఆపరేటివ్, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పలువురు ప్రజా ప్రతినిధులు పలు శాఖల చైర్మన్లు, ప్రత్యేక అతిథులుగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ , జిల్లా ఎస్పీ జి రోహిత్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్ లు, కార్యక్రమ ఆర్గనైజర్లు, తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, మహాత్మ జ్యోతిరావు బాపూలే కళాశాల ప్రత్యేక అధికారి షేక్ బురాన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పర్సా వెంకటేశ్వరావు, విద్యుత్ శాఖ ఏఈ సాయి తరుణ్, ఏఎస్ఐ ప్రసాద్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి




భద్రాచలం పట్టణ ప్రజల అవసరాల నిమిత్తం ఇసుక ర్యాంపుని ప్రారంభించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి..

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):-** కూలి దొరకక పస్తులు ఉంటున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి డిమాండ్ చేశారు.. భద్రాచలం పట్టణ ప్రజల అవసరాల నిమిత్తం వెంటనే ఇసుక ర్యాంపుని ఏర్పాటు చేసి భవనిర్మాణ కార్మికులకు పని చూపించాలని ఆయన అన్నారు. పట్టణంలో సిఐటియు కార్యాలయం లో సిఐటి నాయకులు నకరికంటి నాగరాజు అధ్యక్షతన జరిగిన పట్టణ జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి ,పాల్గొని ఆయన ప్రసంగించారు. ప్రభుత్వాలు మారిన భద్రాచలం పట్టణ ప్రజల బ్రతుకులు మారడం లేదని భద్రాచలం పట్టణ%శీ% అభివృద్ధికి నోచుకోవటం లేదని, భద్రాచలం పట్టణంలో సుమారు 5000 మంది భవన నిర్మాణ కార్మికులకు ఏ విధమైన ఉపాధి లేక అనేక రాష్ట్రాలకి, పట్టణాలకు ,వలసలు పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు... దీనికి కారణం ప్రధానంగా పక్కనే గోదావరి కావలసినంత ఇసుక మేటలు ఉన్న దాన్ని తీసుకొని భవనాలు నిర్మించుకోవడానికి వీలు లేనటువంటి దిక్కుమాలిన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయని, భద్రాచల%శీ% లో ఇసుక ర్యాంపు లేకపోవడం వలన పట్టణ ప్రజలు తమ అవసరాల కోసం ఆంధ్ర రాష్ట్ర %శీ% నుండి ఇతర మార్గాల ద్వారా ఎక్కువ రేటు చెల్లించి ఇసుక కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఇదే అదునుగా భావించిన ఇసుక సరఫరా చేసే ట్రాక్టర్ యజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారని అన్నారు.. పర్మిషన్ లేని ఇసుకతో ప్రజలు నానా పాట్లు పడుతున్నారని వాపోయారు... కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతుందని, ఇసుక లేనందున ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనిఅన్నారు.. వెంటనే స్థానిక ఎమ్మెల్యే డా, తెల్ల%శీ% వెంకటరావు ఎన్నికల ముందు చేసిన వాగ్దానానికి అనుగుణంగా ఇసుక సరఫరాకు చర్యలు తీసుకోవాలని అలాగే ప్రభుత్వ అధికారులు రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఇసుక రాంపును ప్రారంభించి స్థానికులకు తక్కువ రేటుకు ఇసుకను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు ... లేనియెడల భవన నిర్మాణ కార్మికులు ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాల కు సిద్ధంగా ఉన్నామని కనుక పట్టణ ప్రజలకు ఇసుక ర్యాంపును వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి ,బందారు శరత్ బాబు ,జి లక్ష్మణ్, అప్పారీ రాము, డి రామకృష్ణ, గుంజ చెన్నకేశవులు ,గజ్జల రాజు, పిలకశివమ్మ, అజయ్ కుమార్ ,రాయల రాములు , శ్రీనివాస్ ,ఆది, పోసి , నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ ఆఫీస్‌ను తనిఖీ చేసిన డిఆర్ఓ రవీందర్ రావు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని గురువారం డిస్టిక్ రిజిస్టర్ ఆఫీసర్ ఎం. రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు డిఆర్ఓగా పదవి బాధ్యతలు చేపట్టిన క్రమంలో రొటీన్ లో భాగంగా ఇల్లందు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. సబ్ రిజిస్టార్ ఆఫీసు ఎలా నడుస్తుంది? పనితీరు ఎలా ఉంది అనే పలు విషయాలను పరిశీలించారు. కంప్యూటర్ లో నిక్షిప్తమే ఉన్న పలు విషయాలను తనిఖీ చేశారు. జిల్లా రిజిస్టార్ ఆఫీసర్ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న డాక్యుమెంట్ రైటర్స్ డి ఆర్ ఓ తో మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఉన్న గుండాల, ఆళ్ల పల్లి, టేకులపల్లి, ఇల్లందు మండలాల నుండి తమ భూముల, స్థలాల,ఇండ్ల,లోన్ల విషయంలో రిజిస్ట్రేషన్, అగ్రిమెంట్ చేసుకునేందుకు ఇక్కడికి రావడం లేదని, ఇల్లందు పట్టణంలోని 24 నాలుగు వార్డులలో నాలుగు వార్డులకు సంబంధించి నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఇక మిగిలినవి 20 వార్డులేనని అవార్డుల స్థలాలకు ఇళ్లకు సంబంధించి గతంలో రిజిస్ట్రేషన్ ఉంటేనే మరొక రిజిస్ట్రేషన్ చేయగలమని సబ్ రిజిస్టర్ పేర్కొంటున్నారని దీంతో రిజిస్ట్రేషన్ చేయించుకోలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని డాక్యుమెంట్ రైటర్స్ డిఆర్ఓ ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గతంలో మున్సిపల్ కార్యాలయంలో ఇంటి నెంబర్ కలిగి ఉన్న ఇంటికి రిజిస్ట్రేషన్ చేసే వారిని ఆ పరిస్థితి నేడు లేకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. స్పందించిన డిఆర్ఓ రవీందర్ రావు మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఆర్. ఓ హేమలత, జూనియర్ అసిస్టెంట్ నాగేందర్రావు, కార్యాలయ సిబ్బంది డాక్యుమెంట్ రైటర్స్ సత్యనారాయణ, కాలంగి హరికృష్ణ, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మానవ అభివృద్ధి లో సైన్స్ పాత్ర వెల కట్ట లేనిది






ప్రొఫెసర్ శ్రీమతి రాజ్యలక్ష్మి

**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** ప్రముఖ శాస్త్రవేత్త మొట్టమొదటి నోబెల్ బహుమతి గ్రహీత సర్ చంద్రశేఖర వేంకట రామన్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో గురువారం తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ హైదరాబాద్ వారిచే వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా భాద్యురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, "మానవాభివృద్ధి లో సైన్స్ పాత్ర ఎంతో ఉంది "అని అన్నారు. ప్రతి యేటా నంబర్ 7 వ తేదీన సి.వి రామన్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులలో . సృజనాత్మక శక్తి వెలికి తీసి భావితరాలకు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించే ప్రయత్నం తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో జరుగుతోంది అని అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే సైన్స్ మీద అవగాహన కల్పించేందుకు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే మోడ్రన్ ఇఖ్రాలో, వ్యాస వక్తృత్వ ,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతి విభాగంలో. మొదటి మూడు బహుమతులు అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, కస్తూరి ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టిచర్స్ లక్ష్మి ప్రసన్న, నీలా, శిరిషా, సల్మా, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో సర్ సి.వి. రామన్ జయంతి వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-** స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న పురస్కారం, లెనిన్ శాంతి బహుమతి అందుకున్న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్.సి.వి.రామన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను శాస్త్రీయ దృక్పదం అలవరుచుకొని మానవాళి అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రకృతిని సంరక్షిస్తూ సైన్స్ అండ్ టెక్నాలజీని వినియోగించి ఉన్నతమైన విద్యార్థులుగా ఎదగాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా? గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి గదీష్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతీమా పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని, అమలు చేయాలి






జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలో పకడ్బందీగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎస్సీ,ఎస్టీ కేసుల పై కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో పాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సభ్యులనుదేశించి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు భారత రాజ్యాంగం, చట్టప్రకారం ఉన్నటువంటి హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వాలు చేస్తున్నటువంటి కృషి గురించి వివరించారు. పౌర హక్కుల దినం రోజున కేవలం ఎస్సీ, ఎస్టీ హక్కుల కోసం మాత్రమే కాకుండా వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రథమ ప్రాధాన్యత ఎస్సి, ఎస్టీలకు ప్రభుత్వాలు ఇస్తున్నాయని, 33 శాతం సబ్సిడీతో వ్యవసాయ, ఉద్యానవన శాఖల్లో పథకాలు ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకంతో పాటు, వ్యక్తిగత ఆర్థిక అభివృద్ధి కోసం పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, వంటి పథకాలు ఉన్నాయని, అధికారులు ఎస్సీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక జిల్లా కోర్టు ఏర్పాటు కోసం సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయం హైకోర్టు పరిధిలో ఉందని, జిల్లా జడ్జికి వినతిపత్రం అందిస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లా ఏర్పాటు సమయంలో అప్పటి కలెక్టర్ చుంచుపల్లి లో సేవాలాల్ ధ్యాన మందిరం ఏర్పాటుకు స్థలం కేటాయించారని, కానీ ఇప్పటివరకు కార్యచరణ రూపొందించలేదని తెలిపారు. స్పందించిన కలెక్టర్ చుంచుపల్లి తాసిల్దార్ ను పరిశీలించవలసినదిగా ఆదేశించారు. భద్రాచలం మొబైల్ కోర్టులో జడ్జి లేకపోవడం వల్ల అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, నియామకానికి తగిన చర్యలు చేపట్టాలని సభ్యులు తెలిపారు. ఈ అంశం ప్రభుత్వం పరిచయంలో ఉందని, వీలైనంత త్వరగా జడ్జి నియామకం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏ పీ ఓ జనరల్ ఐటీడీఏ డేవిడ్ రాజు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ,జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, సిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో రమాదేవి, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఎనుమూరి లక్ష్మీబాయి, చింతల రవికుమార్, లౌడియా సామ్య లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 8, నవంబర్ 2024

# అమ్మగా నిలిచిన ఆరిఫా రోష్ని ఆశ్రమం






మొదటి పేజీ తరువాయి

అమ్మా నాన్నల ఆకలి బాధ తీరుస్తూ మీ ఆలన పాలన అన్ని తాను చూస్తానని కృత నిశ్చయంతో ఉన్నారు షహనాజ్ బేగం. మరిన్ని వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామం అమ్మగారి పల్లిలో షేక్ షాహిద్ హుస్సేన్, తురాబున్నిషా బేగం దంపతులకు నలుగురు ఆడ సంతానమే. అందులో షహనాజ్ బేగం రెండవ కూతురు. ఆరిఫా అండ్ రోష్ని అనే ఆశ్రమాన్ని నెలకొల్పారు. ఈ పేరులో ఆరిఫా అంటే ఆమె సోదరీ, రోష్ని ఆమె పెద్ద కూతురు రోష్నిల పేరు మీద ఈ ఆశ్రమాన్ని స్థాపించారు. మీకు నేనున్నానంటూ... ఓ కొడుకులా సేవ చేస్తానంటూ ముందుకొచ్చిన ఓ ఆడ కూతురు. దేవుడు నాకు ఈ అవకాశం ఇచ్చాడంటూ సేవలందిస్తూ... పలు అవార్డులు అందుకున్నారు షహనాజ్ బేగం.



### స్ఫూర్తిగా నిలిచిన ఓ వృద్ధురాలి దీనావస్థ :

ఆమె 2011లో వివాహ అనంతరం మండల కేంద్రమైన అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్ కాలనీ గేటు ముందు ఒక వృద్ధురాలు కన్నీరుమున్నీరవడం చూసి తాను చలించిపోయాను. ఆ వృద్ధురాలిని విషయం అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నించగా... చలి జ్వరంతో వణికిపోతూ తన కొడుకు భార జల కర్మాగారం (హెవీ వాటర్ ప్లాంట్)లో ఉద్యోగం చేస్తున్నాడని... అన్నం పెట్టే దిక్కు లేక... నా ఆరోగ్య పరిస్థితిని పట్టించుకోకుండా తనను అనాధులుగా వదిలేశాడని కన్నీళ్ల పర్యంతమైంది. దీంతో తాను ఎంతగానో బాధ పడ్డానని, ఆధునిక యుగంలో కూడా ఇంకా ఇలాంటి అరాచకాలు, నిర్లక్ష్యపు జీవితాలు ఉన్నాయా అని ఆశ్చర్యానికి లోనయ్యాను. ఆ వృద్ధురాలిని తీసుకొని అశ్వాపురం ఆయుర్వేద హాస్పిటల్లో చికిత్స జరిపించారు. అదే సమయంలో తాను ఎలాగైనా ఇలాంటి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలన్న సంకల్పం గట్టిగా నాటుకుంది. ఆ వృద్ధురాలితోపాటు మరో నిరాశ్రయురాలైన మహిళతో 2011లో వృద్ధుల ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి సేవలు కొనసాగించడం ప్రారంభించారు. తన సేవలను కొనియాడుతూ భర్త, సోదరి సహకారంతో మరింత వృద్ధులకు ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు చేయాలని ప్రోత్సహించారు. ఈ క్రమంలో సుమారు పది మంది వృద్ధులకు సేవలందిస్తూ రెండేళ్లు అద్దె ఇంట్లో ఆశ్రమాన్ని నిర్వహించారు. 2015లో అదే మండల కేంద్రంలో మంచికంటి నగర్ ప్రధాన రహదారి ప్రక్కన పక్కా బిల్డింగులో వృద్ధ, అనాధల ఆశ్రమాన్ని నడుపుతున్నారు. ఆమె చేస్తున్న సేవలకు సమాజంలో మంచి ఆదరణ లభించింది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల నుండి ఈ ఆశ్రమం వైపు రావడం మొదలైంది. ఇలా ప్రతి నెలా రూ.5వేలు అద్దె చెల్లిస్తూ... సుమారు తొమ్మిదేళ్లు ఆశ్రమంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా కొనసాగించారు షహనాజ్ బేగం.

### తల్లిదండ్రుల ప్రోత్సాహం... అత్తింటివారి సహకారం.... అండగా నిలిచిన భర్త...

అధైర్య పడకుండా తనకున్న ఆస్తిలో కొద్దో గొప్పో సహాయం చేయాలని తల్లిదండ్రుల సేవా భావాలను ఆదర్శంగా తీసుకుని ఆరిఫా అండ్ రోష్ని షహన బేగం చదువుకునే సమయంలో సేవ చేయాలని ఒక దృఢ సంకల్పంతోనే ఆలోచనతో పాఠశాలలో టెన్త్ పూర్తయిన కొద్దికాలం తర్వాత షహన బేగమును ఉమ్మడి రాష్ట్రంలో కుక్కునూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన ఇచ్చి వివాహం జరిపించారు. అత్త వారింటి వారు ధనికులు కావడం సుమారు 150 ఎకరాల వ్యవసాయ భూమి కలిగి ఉండడంతో తన ఆలోచనలను భర్తకు అత్తమామలకు వివరించారు షహనా బేగం. వారు ఆర్థికంగా సహకరించడంతో కొన్ని సంవత్సరాలు ఆశ్రమాన్ని సజవుగానే కొనసాగించింది.

### అవార్డులు అందుకున్న ఆరిఫా & రోష్ని వృద్ధాశ్రమం :

న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా బహుజన రైటర్స్ నాల్గవ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రహ్మణ్యం, సోషల్ వెల్ఫేర్ కేంద్ర మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ జీ చేతుల మీదుగా ఆరిఫా & రోష్ని వృద్ధాశ్రమ నిర్వాహకురాలైన షహనాజ్ బేగంకు నేషనల్ అవార్డును 2023లో అందజేశారు. ఆమె సేవలను ప్రభుత్వం, కొన్ని సంస్థలు గుర్తించి అభినందించి అవార్డులు బహుకరించారు. కన్న కొడుకులే తల్లిదండ్రులకు సేవలు చేయకుండా అనాధలుగా, ఒంటరిగా వృద్ధులను వదిలిపెట్టే క్రమంలో మీకు నేనున్నానంటూ ముందుకు వచ్చి గత 14 సంవత్సరాల నుండి అనేక సేవలందిస్తూ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న ఆమె సేవలను గుర్తించి ది ఇన్ హిందూ సంస్థ నుంచి "బెస్ట్ వెల్ఫేర్ యాక్టివేట్ నేషనల్" అవార్డును హైదరాబాద్‌లో 2015, "సాహితీ జ్యోతి రావు పూలే జాతీయ పురస్కార్" అవార్డును బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో 2023లో అందించారు. అంతేగాకుండా ఆమె సేవలను గుర్తించి పలువురు ప్రశంసించారు. బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా స్వచ్ఛంద సంస్థలకు, ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు, కవులకు రచయితలకు అందజేస్తుంటారు. స్వచ్ఛంద సంస్థ నుంచి షేక్ షహనాజ్ బేగం సావిత్రిబాయి పూలే అవార్డు కూడా అందుకున్నారు. కన్న తల్లిదండ్రులను రోడ్డు మీద నిర్ధాక్షిణ్యంగా వదిలి వెళుతోన్న బిడ్డలుండగా వారిని చేరదీసి అమ్మలకు అమ్మగా... కుల, మతాలకతీతంగా సేవ చేస్తోన్న షహనాజ్ బేగంను ఆనాటి సావిత్రిబాయి పూలే చేసిన సమాజ సేవ కన్న తక్కువేమి కాదని కొనియాడారు. 2024లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వయో వృద్ధుల దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆమెను ఘనంగా సన్మానించారు..




### హంగు ఆర్భాటాలకు... ఆడంబరాలకు బహుదూరం షహనాజ్ :

ఎదుటి వ్యక్తి కష్టాల్లో ఉంటే... సెల్ఫీలు తీసుకొని సంతోషించే రోజులివి... రోడ్డుపై ప్రమాదం జరిగి ప్రాణం కోసం పరితపించే వ్యక్తి వీడియో స్నేహితులతో పంచుకునే అమానవీయ లోకమిది. తాను చేస్తున్న సేవలను సోషల్ మీడియాలో వైరల్ చేసుకోవడానికి ఆమె మనసు నిరాకరించేది. ఆమె ఎక్కువ దైవభక్తితో అల్లాహ్‌ను నమ్ముకుంటానని. ఆమె ముస్లిమైనప్పటికీ ఖురాన్, బైబిల్, భగవద్గీత గ్రంథాలను పఠిస్తానని, వాటిలో కుడి చేత్తో సాయం చేస్తే ఎడమ చేతికి తెలియకుండా చేయాలన్న కొన్ని నీతి వాక్యాలను చదివినప్పుడు ఆదర్శంగా తీసుకొని ఇంత వరకు తాను తన సేవలు, గొప్పలను వివిధ మాధ్యమాల్లో ప్రకటించడానికి ఆమె దూరంగా ఉండటం ఆమె నిరాడంబరతకు నిదర్శనం. ఆమె కేవలం నిరాశ్రయులకే కాకుండా వరద బాధితులకు, అంటువ్యాధులు సోకిన వారికి, బాధితులు, శరణార్థులు, అంధ, వికలాంగ, వృద్ధులకు, మద్యపాన వ్యసనానికి బానిస అయిన వారికి సైతం చేయూతనిచ్చేందుకు అడుగులు వేస్తున్నామని... దీనికి అందరి సహకారం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.





### 'రేవంతన్న" సహాయం మరువలేనిది :

ఆనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా పాదయాత్రలో భాగంగా అశ్వాపురం మండలం చింతిర్యాల క్రాస్‌రోడ్‌లో రెండు రోజులు బస చేశారు. అదే రోజున స్థానిక నాయకుల సహకారంతో ఆరిఫా రోష్ని ఆశ్రమం గురించి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆశ్రమంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నీళ్లని వివరించారు. ఇందుకు స్పందించిన ఆయన నీళ్ల కోసం బోర్ వేయించారు. ఆయన చేసిన సహాయం తనకు వెన్నుదన్నుగా పనికొచ్చిందని, దీంతో తాను ఎప్పటికీ ఆగకుండా సేవ చేయాలని నిశ్చయించుకున్నానని షహనాజ్ పేర్కొన్నారు. వృద్ధాశ్రమంలో సేద తీరుతోన్న అనాథలు హృదయపూర్వకంగా ఇప్పటికీ రేవంతన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని స్పష్టం చేశారు...

# పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంబించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని






**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )–** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న చుంచుపల్లి మండలం లోని పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరరావు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు .ఈ సందర్బంగా శాసనసభ్యులు మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, అలాగే రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొవాలని అధికారులకు ఆదేశాలు జారిచేసినారు, ఈ సందర్బంగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార శాఖ అధికారి(డి సి ఓ ) సయ్యద్ ఖూర్షిద్ గారు మాట్లాడతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకండా జిల్లాలోని రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని తెలియజేసారు, తప్పకుండా నిబందనల ప్రకారం ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నే ప్రభుత్వ మద్దతు ధర వర్తిసుందని రైతులకు తెలియజేసారు, సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు గారు మాట్లాడతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూమని, రైతులు కూడా సిబ్బందికి సహకరించాలని అధికారులు కూడా సహకరించాలని మిల్లర్లు కూడా రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం ను వెంటనే దిగుమతి చేసుకునే లాగ చర్యలు తీసుకోవాలని కొరినారు, అలాగే ప్రభుత్వ మద్దతు దర "%ఊ%" గ్రేడ్ కు రూ. 2320/– అలాగే "%జ%" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2300/– లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/– క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగత్రలు తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, డి ఎం ఓ త్రీనాథ్ బాబు, ఏ డి ఏ నర్సింహరావు, చుంచుపల్లి మండల ఎం ఆర్ ఓ పి కృష్ణ ,డి టి ఉమా మాహేశ్వర రావు, టి పి సి సి సభ్యులు నాగ సీతరాములు, సి పి ఐ పార్టీ జిల్లా కార్యధర్శి షాభీర్ పాషా,చుంచుపల్లి ఏ ఓ రాజేశ్వరి, డిసిసిబ్యాంకు ఖమ్మం బ్రాంచి కొత్తగూడెం మేనేజర్ ఇ శాంతిరాగమయి, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధ రావు, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, ఏ ఈ ఓ మమత, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, ఆడిటర్ హనుమన్ గారు, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు కట్టా నాగయ్య, కట్టా సాంబశీవ రావు, మన్నే నాగేశ్వర రావు, కట్టా సంతోష్, మన్నెం భద్రయ్య, చిన్న రామయ్య, హమాలీ మేస్త్రి చింతా నాగేశ్వర రావు, రైతులు పాల్గోన్నారు.

# కర్షకుడికి అండ... కాంగ్రెస్ జెండా!

## -రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## -మట్టా రాగమయి దయానంద్





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** రాష్ట్రంలో కార్మికులు, కర్షకులు ఇచ్చిన బలంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,వారికీ అండ కాంగ్రెస్ జెండానేనని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద అన్నారు.మండల పరిధిలోని పినపాక రామానుజవరం తెలగవరం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మేజర్ పంచాయతీ తల్లాడ, అంజనాపురం గ్రామల్లో సొసైటీ ఆధ్వర్యంలో ఏరా ్పటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం సుమారు 7 లక్షల కోట్ల అప్పులు ఊబిలో ఉన్న రైతుల సంక్షేమమే ధ్యేయమని వరంగల్ లో ఇచ్చిన మాట ప్రకారం పైసా పైసా కూడా పెడుతూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 8-9 మాసాలలోనే రైతు రుణమాఫీ చేసి చూపించామన్నారు.ఆగస్టు 15 నాటికి 18 వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల లోపు రుణం ప్రభుత్వం మాఫీ చేసిందని ఆమె తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి మాఫీ కాలేదని, వారికోసం ప్రభుత్వం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసిందన్నారు. అతి త్వరలోనే నాలుగో విడత కింద అర్హులైన వారందరికీ మాఫీ వస్తుందని అన్నారు. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతల్లో చేసిన లక్ష రూపాయలు రుణమాఫీ పథకం వడ్డీ మాఫీ పథకం గా మారిందని ఆమె ఎద్దేవా చేశారు.రైతులకు మద్దతు ధరను కల్పించడమే కాకుండా, మొట్టమొదటిసారిగా సన్నాలకు 500 రూపాయల బోనస్ను ప్రభుత్వం ప్రకటించిందని, రైతులు దళారులను నమ్మి మోసపోరాదని ఆమె సూచించారు.మీ అందరి ఆశీర్వాదంతో శాసనసభ్యురాలుగా ఎన్నికయ్యానని,రాజకీయాలకు అతీతంగా ఓ విద్యావంతురాలిగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట స్థానిక తహసిల్దార్,ఎంపీడీవో,ఎంపీవోవ్యవసాయ శాఖ అధికారులు,ఐకెపి బృందం,తల్లాడ,మిట్టపల్లి సొసైటీ చైర్మన్ ల తో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# పత్తి మార్కెట్ యార్డ్ లో క్రయ విక్రయాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం,, (సూర్య బ్యూరో):** గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పత్తి మార్కెట్ యార్డ్ నందు క్రయ విక్రయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. పత్తి అమ్మకం నిమిత్తం రైతులు మార్కెట్ యార్డ్ కు తీసుకుని వచ్చిన పత్తి బస్తాల తేమ శాతం నిర్ధారించే మాయిశ్చర్ మీటర్లు ద్వారా తేమను పరిశీలించి, ధరల వ్యత్యాసాలను పరిశీలించి రైతులకు అధిక ధర పొందుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న సౌకర్యాలను తెలుసుకుని మార్కెట్ యార్డ్ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలని మార్కెట్ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు.

# నాణ్యమైన మంచి ధర కోసం ప్రతి పంట కోత - తీతలో తీసుకోవాల్సిన మెళకువలు







**వైరాటౌన్( సూర్య ప్రతినిధి) నవంబర్ 07:-** జిల్లాలో రైతుల సాగు చేసే ప్రధానమైన పంటల్లో ప్రత్తి పంట ముఖ్యమైనది. ఈ వాన కాలంలో జిల్లాలో ప్రత్తిని సుమారు 1.96 లక్షల ఎకరాలలో సాగు చేయడం ప్రస్తుతం తీత దశలో ఉన్న పత్తి, రైతులు ముమ్మరంగా ప్రత్తి తీతలు మొదలు పెట్టడం జరిగింది. ఈ తరుణంలో నాణ్యమైన ప్రత్తి మరియు మార్కెట్లో మంచి ధర కోసం, ప్రత్తి తీతలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రవికుమార్ వివరించడం జరిగింది.ప్రత్తిలో పూత దఫదఫాలుగా రావడం వల్ల ప్రత్తిని దాదాపు 4 సార్లు తీయవలసి వస్తుందని,బాగా ఎండిన ప్రత్తిని మాత్రమే గుల్లల నుండి వేరు చేయాలని లేనిచో ప్రత్తితో పాటు తొడిమలు, కాడలు, ఆకులు వస్తాయి.ప్రత్తి తీత ఎక్కువగా చలికాలంలో తీయడం జరుగుతుంది.ఈ కాలంలో ఎక్కువగా మంచు కురియటం వలన ఉదయాన్నే ప్రత్తి తేమగా, ముద్దగా ఉంటుంది. కాబట్టి ప్రత్తిని ఉదయం 10 గం. ల నుండి ఒంటి గంట వరకు, సాయంత్రం 3 నుండి 6 గంటలలోపు తీయాలి. మరీ ఎండ సమయంలో మధ్యాహ్నం ఎక్కువ తీసినా ప్రత్తితో పాటు తొడిమలు, కాడ కూడా వస్తుంది. కావున సమయాన్ని పాటించాలి.ప్రత్తి తీసిన తర్వాత నీడలో ప్లాస్టిక్ పట్టాల మీద/ తాటి ప్రతుల మీద వేసి ఆరబెట్టినట్లయితే గింజ గట్టిపడి ప్రత్తిలో తేమ శాతం తగ్గి శుభ్రంగా ఉంటుంది. తర్వాత గోనె సంచులలో తొక్కి తేమ తగలకుండా నిల్వ చేసుకొని, మార్కెట్ రేటు వున్నప్పుడు అమ్ముకోవాలి. ప్రత్తి తీసిన వెంటనే ఆరబెట్టకుండా సంచులలో తొక్కి నిల్వచేస్తే, లోపలవున్న తేమకు గింజ ముడుచుకపోవడం, దూది నాణ్యత తగ్గటం జరుగుతుంది.

**ప్రత్తిని ఎండబెట్టుట నాణ్యతా ప్రమాణాలు:** ప్రత్తి నాణ్యత అనేది ప్రధానంగా జన్యు సంబంధమైనది. ఇది కొంత వరకు వాతా వరణ పరిస్థితులు, పోషకాల యాజ మాన్యం, పంటలలో చీడ పీడల తాకి డిపైన ఆధారపడి ఉంటుంది.అంతే కాకు ండా ప్రత్తి నాణ్యత ముఖ్యంగా పింజ పొడవు, పింజ గట్టితనం, పింజ మృదు త్వం, పింజ పరిపక్వత మీద ఆధారపడి ఉంటుంది. ఈ నాణ్యత లక్షణాలు ప్రత్తి రకాలను బట్టి కూడా మారుతూ ఉంటాయి. అప్పుడు మార్కెట్లో ఏ ప్రత్తికి మంచి రేటు వస్తుందో, ఆ రకాన్ని ఎంపిక చేసుకోవలసి వుంటుంది .చేనులో నుంచి ఏరిన ప్రత్తిని నీడలో మంచి నేల మీద / ప్లాస్టిక్ పట్టాల మీద మండెలు వేసి ఆరబెట్టాలి. ఇలా 1,2 రోజులు చేయడం వలన ప్రత్తిలో గింజ బాగా గట్టి పడటమే కాకుండా, తేమ శాతం కూడా తగ్గి ప్రత్తి శుభ్రంగా ఉంటుంది. ప్రత్తిలో తేమ శాతం 10 లోపు (అనగా 8 లేదా 9%) ఉంటే మంచి రేటు లభిస్తుంది.8% తేమ ఉన్న ప్రత్తిని గోనె సంచులలో తొక్కి తేమ తగలని చోట నిల్వ చేయవచ్చు. మంచి రేటు రాగానే మార్కెట్లో అమ్మవచ్చును.రైతులు పైన తెలిపిన మెలకువలను నాణ్యమైన పత్తి మరియు మంచి ధర వచ్చే అవకాశం ఉంటుంది.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

## -డిప్యూటీ సీఎంకు అడుగడుగునా జననీరాజనం, -మల్లు భట్టి విక్రమార్కను గజమాలతో స్వాగతించిన కాంగ్రెస్ నాయకులు

## -హారతితో ఘన స్వాగతం పలికిన మహిళలు, -ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క









**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :** అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద బోనకల్ నుండి ఆళ్లపాడు మీదుగా రాయన్నపేట వరకు 9 కిలోమీటర్ల మేర రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. ముందుగా బోనకల్ గ్రామానికి చెందిన మహిళలు భట్టి విక్రమార్క కు తిలకం దిద్ది హారతితో స్వాగతం పలికారు. గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు, యువ ఎన్నారై భాగం రాకేష్ లు గజమాలతో స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత ఎన్ఆర్ఐ బిపి నాయక్ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లా డుతూ గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రత్యేకంగా అభివృద్ధి చేయ డమే తమ ధ్యేయమన్నారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి చేయలేకపోయామని, ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధికి భారీగా నిధులు తీసుకొస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీ ల పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకోవ డానికి రూ.5 లక్షలు అందించబోతున్నామన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని సమస్యల పరిష్కారానికై భట్టి విక్రమార్క కు వారి వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ హేమలత, తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపిడిఓ రురావత్ రమాదేవి, ఆర్ఐ గుగులోతు లక్ష్మణ్, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ యువ నేత బిపి నాయక్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, ఎన్నారై భాగం రాకేష్, మాజీ జెడ్పిటిసి సుధీర్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు,బండి వెంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మయ్య, పాసంగులపాటి కోటేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య భద్రునాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రభావతి తదితర వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 08 నవంబర్ 2024

# ఎన్ సి సి విధుల కోసం శాశ్వత కార్యాలయ భవనం ఏర్పాటుకు పలు స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం, సూర్య బ్యూరో నవంబర్-7:**
ఎన్.సి.సి. విధుల కోసం శాశ్వత కార్యాలయ భవనం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నగరంలో పలు స్థలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఖమ్మం త్రీ టౌన్ లోని పాత డిఈఓ ఆఫీస్ ప్రాంగణం, జిల్లా సబ్ జైళ్ల అధికారి కార్యాలయం ప్రాంగణం స్థలాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలను కలియతిరిగి కార్యాలయం విధుల నిర్వహణకు అనుకూలతను కలెక్టర్ పరిశీలించారు. మరింత విశాలమైన స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక కాల్వ ఒడ్డు వద్ద మున్నేరు తీగల వంతెన బిడ్జ్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వైకుంఠదామం, కాల్వొడ్డు పరిసరాల ప్రాంతాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్లాన్ మ్యాప్ పై అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానికల ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నల్ ఎస్.కె. భద్ర, కర్నల్ నవీన్ యాదవ్, జిల్లా జైళ్ల అధికారి జి. వెంకటేశ్వర్లు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -నవంబర్ 8 నుంచి ఇంటింటి సర్వే జిల్లాలో ప్రారంభించాలి**

**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. సర్వే నిర్వహణకు నిర్దేశించిన ఫార్మాట్ లో ఫారం లు సిద్ధమయ్యాయా, సర్వే సిబ్బందికి అవసరమైన పరికరాలు, స్టేషనరీ ఐటెమ్స్ పంపిణీ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 8 నుంచి ఖమ్మం జిల్లాలో ఇం టింటికి తిరుగుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ ప్రారం భించాలని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం వర్గానికి జెడ్పీ డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, ఖమ్మం కార్పొరేషన్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వైరా నియోజకవర్గానికి ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మధిర నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ అధికారి ఖమ్మం నర్సింహారావు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఆర్డిఓ కల్లూరు రాజేందర్ లు ఇంచార్జి లుగా ఉంటారని అన్నారు. సర్వే ప్రాముఖ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. అసెంబ్లీ ఇంచార్జి అధికారులు ఏదైనా శాఖ నుంచి సరైన స్పందన లేకపోతే సమాచారం అందిస్తారని, వెంటనే పనితీరు మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయిలో బాధ్యతలను స్వీకరించి సర్వే పనులు ప్రారంభించేలా సన్నద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియమించిన ఎన్యుమరేటర్లు వెంటనే రిపోర్టు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేకు రిపోర్ట్ చేయని ఎన్యుమరేటర్లకు గల కారణాలను సంబంధిత శాఖ అధిపతుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే విధులు చాలా తప్పనిసరి అని, ఇది వాలంటరీ పని కాదని తప్పనిసరిగా చేయాల్సిన బాధ్యతని, దీనిపై నిర్లక్ష్యంగా వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, సర్వే నిర్వహణకు ప్రాథమికంగా అవసరమైన సామాగ్రి, ప్రశ్నావళి ఫార్మాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సర్వే నిర్వహణకు నియమించిన ఎన్యుమరేటర్లు విధులకు హాజరయ్యే విధంగా సంబంధిత శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా చిత్రకళా ప్రదర్శన

**-విద్యార్థులలో స్ఫూర్తి నింపిన పెన్సిల్ ఆర్ట్ చిత్రాలు.**

**-పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 54వ జన్మదినోత్సవం (నవంబర్ 8) పురస్కరించుకొని స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో గురువారం ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రముఖ చిత్రకారిణి నిర్మల సాయి శ్రీ ఆధ్వర్యంలో రేవంత్ 54వ జన్మదిన సందర్భంగా 54 చిత్రాలను ప్రదర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను చిత్రాల ద్వారా ప్రదర్శనలో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ చిత్రాలు నేర్చుకోవడం వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి ,మనశ్శాంతి కలగడం వంటి ప్రయోజనాలు చేకూరుతాయని విద్యార్థులకు వివరించారు. చిత్రకారిణి జి. నిర్మల సాయి శ్రీ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖచిత్రంతో కూడిన ప్రభుత్వ పథకాల చిత్రాలను గీయడానికి తనకు మూడు నెలలు సమయం పట్టిందన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు బంధు, ఇందిరమ్మ ఇల్లు, వృద్ధాప్య పెన్షన్లు , విద్య అభివృద్ధి, గీత కార్మికులు, గొర్రెల కాపరులు , మత్స్యకారులకు చేయూత సంబంధించిన చిత్రాలను ఆర్ట్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు , నరుకుల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పశు వైద్యురాలు కె మమత



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 7 :**
మండల పరిది యజ్ఞనారాయణపురం గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ , పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారిణి కె. మమత ఘనంగా ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి 38 పశువులకు చికిత్స చేసినట్లు,56 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చలికాలం ప్రారంభమైందున గేదెలు ఎక్కువగా ఎదకు వస్తాయని, పశువులు ఎదకు వచ్చినప్పుడు అరవడం, బెదురుగా చూడడం, చిరు మూత్రం పోయడం, పలుచని తీగలు వేయడం లాంటివి చేస్తాయని, పాడిరైతులు సకాలంలో ఎదను గుర్తించి సమీప ఈ కార్యక్రమంలోని వీఎల్ఓ శ్రీనివాసరావు, గోపాలమిత్ర సూపర్వైజర్ తుమ్మల వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్, అప్పారావు, బి వెంకటేశ్వర్లు రమేష్, శివకృష్ణ, వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు గ్రామంలో ఉన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డున పడిన 7 గురు డి ఎస్ సి -2024 బ్యాచ్ అభ్యర్థులు

**- అక్టోబర్ 16 న డి ఎస్ సి ఉద్యోగం నియామాక పత్రం అందజేత**



**ఖమ్మం ,సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
నవంబర్ 6 న ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖా ధికారి సోమశేఖర శర్మ ఉత్తర్వులు 22 రెండు రోజుల తర్వాత ఉద్యోగం నుండి అర్హత లేదనీ సాకుతో తొలగించినట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో ఖమ్మం డీ ఈ ఓ కార్యాలయం వద్దా కన్నీరు మున్నీరు గా విలపించిన 7 గురు హిందీ పండిట్ ఉద్యోగులు. ఖమ్మం జిల్లా మధిర మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ పండిట్ టీచర్లను ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉద్యోగం కోల్పోయిన హిందీ పండిట్ టీచర్లలో మధిర సీపీఎస్ పాఠశాల కొత్తగా హిందీ పండుగ నియామతమైన. మాయరి నాగేశ్వర్ రావు చిలుకూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి దోర్నాల లావణ్య ఎర్రుపాలెం మండలం బానిగండ్లపాడు పాఠశాల నుండి సట్టు రామలింగయ్య రేమిడిచర్ల పాఠశాల నుండి తాటికొండ శ్రీదేవి 2024 డీఎస్సీలో హిందీ పండిట్ గా నియమితులైన వారు ఉద్యోగం నుండి తొలగించబడినట్లు విద్యాశాఖ నిర్ణయించింది

# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నగరంలోని రోటరీనగర్ కి చెందిన మాదాల వెంకట రామకృష్ణ కుమార్తె వివాహం స్థానిక ఎస్ ఆర్ గార్డెన్స్ లో గురువారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మ ంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఖమ్మం నందు మాజీ మంత్రి పువ్వాడ పర్యటన..

**ఖమ్మం ,సూర్య టౌన్ న్యూస్**







ఖమ్మం మధురా నగర్ నందు కార్పొరేటర్ కూరాకుల వలరాజు స్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు.భక్తి శ్రద్దలతో నిర్వహించే పడి పూజ,హెూమగుండం నియమ నిష్టలతో ఆచరిస్తారని అన్నారు.ఖమ్మం అయ్యప్ప స్వామి వారి భక్తులను దృష్టిలో పెట్టుకుని వారికీ అనుకూలంగా బైపాస్ రోడ్ నందు అయ్యప్ప స్వామి వారి గుడి నిర్మించేలా కృషి చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాఘభూషణం,నగర అధ్యక్షులు పగడాల నాగ రాజు,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,కూరాకుల వలరాజు,బిక్కసాని జస్వంత్,దేవభక్తిని కిషోర్,కొత్త వెంకటేశ్వర రావు,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహనంలో ప్రసవించిన గర్భిణి..

## -తల్లిబిడ్డ క్షేమం..108 సిబ్బందికి అభినందనలు

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్....**



ఓం నిండు గర్భిణి 108 వాహనంలో ప్రసవించింది.. పండంటి ఆడబిడ్డకు జన్మని చ్చింది.. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. 108 వాహనంలో ప్రస వానికి సహకరించి ప్రాథమిక వైద్యసేవల ందించిన 108 సిబ్బందిని కుట ుంబం సభ్యులు, ప్రజలు అభినంది ంచారు. ఈ సంఘటన గురువారం తిరుమలా యపాలెం మండలంలో చోటు చేసుకుంది. 108 ఎమర్జెన్సీ టెక్నిషి యన్ అంబాల రాణి తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం జల్లెపల్లి గ్రామానికి చెందిన పందిరి దివ్య పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి కాల్ చేశారు. తక్షణమే స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని గర్భిణిని ఖమ్మం ప్రభుత్వా సుపత్రికి తరలిస్తున్నారు. అయితే మార్గంమధ్యలో పురిటినొప్పులు రావడంతో గర్భిణికి 108 ఎమర్జెన్సీ టెక్నిషియన్ అంబాల రాణి, పైలెట్ లింగయ్య ప్రాథమిక వైద్యసేవలందించారు. కాగా 108 వాహనంలోనే ఆమె చల్లటినొప్పులతో ప్రసవించింది. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ బిడ్డ 2.5కేజీలు ఉన్నట్లు, తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని రాణి చెప్పారు. అనంతరం ఖమ్మం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. కాగా చల్లటి కాన్పుకు ప్రాథమిక వైద్యసేవ లందించిన ఎమర్జెన్సీ టెక్నిషియన్ అంబాల రాణికి, పైలెట్ లింగయ్యకు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. వారి సేవలను అభినందించారు.

# ఇదెక్కడి న్యాయం ...

## -గట్టుమల్ల పొలం పంచాయతీలో పెద్దమనుషులు
## -గిరిజనుల మధ్య రచ్చకెక్కుతున్న రాజకీయ జోక్యం
## -తహసీల్దార్ చెప్పిన డోంట్ కేర్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -**






గిరిజనులకు సంపూర్ణ న్యాయం సమకూర్చే అటవీ హక్కుల చట్టం ఇక్కడ అబాసుపాలవుతుంది. ఓ పొలం పంచాయతీలో పెద్ద మనుషులు రాజకీయం చేస్తూ గిరిజనులకు గిరిజనులకు మధ్య ఐక్యత దెబ్బతీస్తుంది. ఓ పొలం విషయంలో 3 సంవత్సరాల నుండి గిరిజనులు అభ్యర్థిస్తూ సంబంధిత తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తే పరిశీలించిన రెవిన్యూ అధికారి సంబంధిత గిరిజనుల భూమి సీలింగ్ భూమి కాదని చెప్పినప్పటికీ ఆ మాటలను బెఖాతరు చేస్తూ ఆ ప్రాంతంలోని ఆదివాసి గిరిజనులను రాజకీయ నేతలు ఉసిగొల్పి ఆ భూమి మాదేనంటూ దౌర్జన్యాలకు పాలుపడుతున్నారని సంబంధిత బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి....భద్రద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల పెద్దతండాకు చెందిన బాదావత్ రామకోటికి సంబ ంధించిన కుటుంబీకులకు 2019లో సర్వే నం 118లో గల 5ఎకరాల 19 గుంటల భూమి కాళ్ళూరి ఉమామేశ్వరావు వద్ద కొనుగోలు చేసారు. అప్పటి నుండి సంబంధిత భూమిలో ఆ బంజారా గిరిజనుడు సాగు చేసుకుంటున్నాడు. ఐతే గట్టుమల్ల ప్రాంతంలో గత కొన్నేళ్లుగా సీలింగ్ భూమి గిరిజనేతరుల స్వాధీనంలో ఉన్నదని,ఆ భూములన్నీ గిరిజనులకే దక్కాలని గిరిజనులు గతంలో భూపోరాటాలు చేసిన సందర్భాలు అనేకం. దింతో పాటు గట్టుమల్ల ప్రాంతంలో సర్వే నం 118లో బంజారా గిరిజనులు సాగు చేసుకుంటున్న 5ఎకరాల 19 గుంటలు కూడా మాకే చెంది ఉండాలని ఆ ప్రాంత గిరిజనుల మధ్య భూ వివాదం చోటు చేసుకుంది. బంజారా గిరిజనుడు తనకు హక్కు కలిగిన భూమి చుట్టూరా ఫెంచింగ్ ఏర్పాటు చేస్తే ఆ పెంచింగ్ కాస్త తొలగించి ఆదివాసీ గిరిజనులు ఆ భూమిని స్వాధీన పరచుకునేందుకు ప్రయత్ని ంచడం ఎంతవరకు న్యాయమని రేగళ్ళకు చెందిన బంజారా గిరిజనుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ఈ విషయంలో ఆ ప్రాంతంలో సీలింగ్ యాక్ట్ ప్రకారం ఉన్న భూములను రెవిన్యూ కార్యాలయం ద్వారా ప్రత్యేక సర్వే చేపట్టి సర్వే నం 112లో 15.98 ఎకరాలు, సర్వే నం 13లో 7.53 ఎకరాలు, సర్వే నం 14 లో 12.48ఎకరాలు, సర్వే నం 115లో 11.08 ఎకరాలు, సర్వే నం 16లో 07.53ఎకరాలు సీలింగ్ యాక్ట్ కు సంబందించిన భూములని మండల రెవిన్యూ శాఖ ధ్రువీకరించింది .అయితే రేగళ్ళకు చెందిన బంజారా గిరిజనుడైన రామకోటి సర్వేనం 118లో ఉన్న 5ఎకరాల 19గుంటల భూమి సీలింగ్ యాక్ట్ లో లేదని తేల్చి చెప్పారు. అయినప్పటికీ కొంతమంది స్వార్ధం తో రాజకీయ పెద్దలు గిరిజనులు గిరిజనులకు మధ్య వివాదానికి ఉసి గొలుపుతున్నారని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత మండల సర్వేయర్, తహసీల్దార్ మరొక్కసారి గట్టుమట్లలో ఉన్న సీలింగ్ భూములను పరి శీలించి తనకు న్యాయం చేయాలని బంజారా గిరిజనుడు వేడుకుంటున్నాడు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మందుల పట్టిక, సిటిజెన్ చార్ట్ ప్రదర్శించాలి

## -జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కళావతి భాయి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోర్డు నందు మందుల పట్టికను, సిటిజెన్ చార్ట్ మరియు స్థాఫ్ వివరాలు ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కళావతి భాయిపేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సూపర్ వైజర్లకు, ఫార్మాసిస్టులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఖమ్మంలోని సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో రివ్యూ సమీక్ష జరిగి ంది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కళావతి భాయి మాట్లాడుతూ పీహెచ్సీ, సబ్ సెంటర్ పరిధి లో అందించే సేవలను హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్ నందు నమోదు చేసి లక్ష్యాలను సాధి ంచాలన్నారు. ముఖ్యంగా ప్రణాళిక, కోల్డ్ చైన్ నిర్వహణ, వాక్సిన్ పంపిణి, ఇమ్యూనైజషన్ షెడ్యూల్, ఏఐ ఎఫ్ఐ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే ప్రతి గర్భిణీ, చిన్నారిని గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు అందించి ప్రతి లబ్ధిదారుణ్ణి యు విన్ పోర్టల్ నందు నమోదు చేయాలని, ఖర్చు అయిన వాక్సిన్ ను ఏ విన్ పోర్టల్ లో తప్పనిసరిగ్గా నమోదు చేయాలని చెప్పారు. అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు జిల్లా లో అమలు తీరు మెరుగు పరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి వైద్యులు సిబ్బంది కృషి చేయాలని ఆమె చెప్పారు. అసంక్రమణ వ్యాధులను అరికట్టుటకు పరీక్షలు, చికిత్సలు మెరుగుగా చేయాలని, మందుల పంపిణి, విధానం లో లోపం లేకుండా లబ్దిదారులకు అందించాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలని ఆమె చెప్పారు తదనంతరం డి డి డి ఏం పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఎలా నమోదు చేయాలో వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు పాల్గొన్నారు

# తోపుడు బండి అధినేత అలీ ఇక లేరు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 7 :**




ప్రముఖ తోపుడు బండి అధినేత అలీ గుండెపోటుతో మృతి చెందినట్లు కుట ుంబ సభ్యులు తెలిపారు సేవలు మరువలేనివని కల్లూరు పలువురు ప్రముఖులు అన్నారు సాదిక్ సేవలు జీవితాంతం ప్రతి ఒక్కరూ హృదయాల్లో మిగిలిపోతాయని వారు తెలిపారు రాజకుమారుతి తీరని లోటు అని ప్రతి ఒక్కరూ భావోద్వేగాలకు గురైనెరు



# బదిలీ అధికారిని సన్మానించిన జియం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** కోయగూడెం ఉపరితల గని లో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పని చేసి కార్పొరేట్ పర్చేజ్ విభాగానికి బదిలీ పై వెళుతున్న వి. శ్రీనివాసరావు ప్రాజెక్ట్ అధికారిని జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు కూడా శాలువా జ్ఞాపకతో సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక లక్ష్య సాధనకు, రక్షణతో కూడిన ఉత్పత్తికి, కోయగూడెంలో వారు అందించిన సేవలు ప్రశంసనీయమని, శ్రీనివాస్ రావు ఇక్కడ పనిచేసిన భవిష్యత్తులో కూడా ఇదే పనితీరు కనబరిచి కంపెనీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎజియం ఐడి గిరిధర్ రావు, ఏరియా ఇంజనీరింగ్ నరసింహ రాజు,జేకే ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు, డిజియం సివిల్ రవి కుమార్, ఇతర అధికారులు దిలీప్ కుమార్, నాగరాజు నాయక్, మధు బాబు, మహేష్, నాగేశ్వరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన టీజీ జెన్కో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** – తెలంగాణ జెన్కో విద్యుత్ సంస్థల్లో ఉద్యోగులకు పాల్వంచలోని కేటీపీఎస్ విద్యుత్ కళాభారతి గ్రౌండ్ లో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం కేటీపీఎస్ ఏడవ దశ సి వెంకటేశ్వరరావు ఐదో హారదశి ప్రభాకర్ రావు,ట్రైనింగ్ సెంటర్ సీఈలు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ముందుగా ఫుట్బాల్ పోటీలు శ్రీశైలం టీం పాల్వంచ 7వ దశ టీమ్ల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఏడవ దశ ఎస్సీ 1 గేమ్స్ సెక్రటరీ వీరస్వామి గేమ్స్ ఇన్చార్జి లోహిత్ కుమార్ రాష్ట్రంలోని అన్ని విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఫారెస్ట్ భూములను దౌర్జన్యంగా అక్రమించుకుంటున్న గిరిజనేతరులు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** రెవిన్యూ ఫారెస్ట్ భూములను గిరిజనేతరులు దౌర్జన్యంగా అక్రమించుకుంటున్నారని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పేర్కొంటూ గురువారం పాల్వంచ రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తసిల్దార్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. పాల్వంచ మండలం పాండు రంగాపురం రెవెన్యూ,ఫారెస్ట్ పరిదిలో నర్సమ్మ గుట్టచీమలొద్ది అటవీ ప్రాంతంలో సర్వే నెంబర్126లో సుమారు 2000 ఎకరాల భూముల పై కన్నేసిన పాండురంగాపురం లోవున్న కొంత మంది గిరిజ నేతరులు వారం రోజుల తరబడి యుద్ధ ప్రాతిపదికన కోత మిషన్ లతో పెద్ద పెద్ద వృక్షాలను నరికి భూములను అక్రమించుకోవడానికి సదును చేస్తున్నారు. గతంలో ఆ ప్రాంత కొంత భూములను అమ్ముకొని సొమ్ము చేసుకున్న దాఖలు కూడా ఉన్నాయని తెలిపారు. రెవిన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు తక్షణమే స్పందించి తగిన విచారణ జరిపి కబ్జాదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవహక్కుల సంఘము అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్, పాయం సరోజిని, కల్తీ రాములక్క, కల్తీ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇల్లందులో జరుగు అమరులసభకు తరలిరండి– యాకుబ్ షావలి




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** నేడు ఇల్లందు పట్టణంలోని ఎల్లన్న భవన్ లో అమరవీరుల ఆశయ సాధన కోసం నిర్వహించే సభను విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఇల్లందు ఏరియా కార్యదర్శులు షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎల్లన్న భవన్లో హమాలీ కార్మికుల సమావేశం ఎలేందర్ అధ్యక్షతన జరిగింది. అనంతరం పాతబస్టాండ్ లోనీ అయితా కాంప్లెక్స్ కార్మికుల మస్టర్ అడ్డావద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలలో టియుసిఐ నేతలు మల్లెల వెంకటేశ్వర్లు యాకూబ్ షావలి లు మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ ఇల్లందు ఎంతోమంది వీరపుత్రులకు వీరవనితలకు పురుడు పోసిందని, లెక్కలేనని త్యాగాలు వీర గాధలకు చారిత్రాత్మక ఉద్యమాలకు సాక్ష్యంగా నిలబడిందన్నారు. ప్రజలకు ఈ పోరాటాల ఫలితంగా అనేక విజయాలు హక్కులు సాధించబడ్డాయి అన్నారు. వేలాది ఎకరాల పోడు భూమిని ప్రజలు సాధించుకున్నారని తెలిపారు. ఈ విజయాలు సాధించుటకు ఎంతోమంది వీరులు వీరవనితలు తమ నెత్తురుని ధార పోయాల్సి వచ్చిందని, అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. జరిగే అమరవీరుల సభకు అత్యధిక సంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బోళ్ల సీతారాములు, బొల్లి రవి, మోటం సంపత్ బాజ్య శ్రీను,వార శ్యామ్,సందీప్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం

## డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మక, కర్షక, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుదామని ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామంలో సిపిఐఎంఎల్ మాస్లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం అమరవీరుల సంస్మరణ నిర్వహించారు. ఈ క్రమంలో కామ్రేడ్ కొర్స పోతప్ప స్తూపం వద్ద అరుణ పతాకం ఆవిష్కరించగా కుంజా అర్జున్ అధ్యక్షతన సంస్మరణసభ జరిగింది. ఈ సభలో ప్రభాకర్ మాట్లాడుతూ పెట్టుబడి దారీ సమాజాన్ని ఓడించి, కార్మిక, కర్షక, కష్ట జీవుల, స్త్రీలకు సమాన హక్కులను సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడీని, భూస్వాముల, పెత్తం దారుల అణచివేతను ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో జరుగుతున్న దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హతమార్చారాన్ని నేడు కూడా, పెట్టుబడుదారి భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని దీని మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని కోర్టులని పాలకులు త వం స నం సాలంగా ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు దేశంలో అదానీ, అంబానీల దోపిడీ పెరిగి పోతుందని, దీనికి పాలకుల వత్తాసు ఉన్నదని ఆయన అన్నారు. నేడు రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర పాలకులు ఇవ్వటం లేదని రైతును నిండా ముంచుతున్నారని అన్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, అలాగే ఎన్నికల హామీలో రైతులకు రుణమాఫీలు చేస్తానని అరకొర చేశారని అన్నారు. దేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన నిరుద్యోగము పెరిగిపోయిందని దేశంలో ప్రవేటీకరణ, సరళీకరణ, గ్లోబలైజేషన్ విధానాలతోటి దేశాన్ని సామ్రాజ్యవాదులకు పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్ధంతి సభలో మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, కొర్స పోతురాజు, తురం జానకమ్మ, జెడ్డి అజిత, యాట్ల శ్రీదేవి, పండాముత్యాలు, కాశిని కొట్టి మంగ, మడకం వెంకమ్మ, కొర్స అశోక్ పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన గౌస్‌ను సన్మానించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో గత 30 ఏళ్లుగా వివిధ హెూదాల్లో పనిచేసి నేడు పదవి విరమణ చేస్తున్న కొత్తగూడెం ఐఎన్టియూసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ గౌస్ ని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శాలువాతో సన్మానించి పూల బొకేతో సత్కరించారు. రుద్రంపూర్ ఆర్సీహెచ్పి కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గౌస్ పదవివిరమణ సన్మాన సభకు హాజరైన సీతారాములు మాట్లాడుతు సింగరేణి సంస్థలో వివిధ పని ప్రదేశాల్లో ఆయన పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేస్తు సహచరులతో కలివిడిగా ఉంటు అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం బాగుండాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కాంగ్రెస్ ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ జయప్రకాశ్, నర్సింహారావు, రామవరం పరిరక్షణ సమితి పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు పంపిణీ

## తహశీల్దార్ బి సంధ్యారాణి



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులందరికీ ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తహశీల్దార్ బి సంధ్యారాణి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మత్య సొసైటీలకు, పంచాయతీ చెరువులకు, మత్స్యశాఖ ద్వారా వచ్చిన ఉచిత చేప పిల్లలను జిల్లా మత్యశాఖ అధికారి ఎండి ఇంతియాజ్ తో కలిసి ఆమె మత్స్యకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను, ఆదుకోవాలనే లక్ష్యంతో మత్స్యకారులందరికి ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ చేప పిల్లల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ మాట్లాడుతూ చంద్రుగొండ మండల వ్యాప్తంగా 87 వేల చేప పిల్లలను నేడు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో బొచ్చ 30,450, శీలవతి 30, 450, బంగారు తీగ 26, 100, చేప పిల్లలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో 11 సొసైటీ సంఘాల చెరువులో ఉండగా, మూడు గ్రామపంచాయతీలు చెరువులు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 50 శాతం చేప పిల్లల పంపిణీ చేయడం జరిగిందని, మరో పది రోజుల్లో పూర్తిస్థాయిలో చేపల పంపిణీ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్ స్పెక్టర్ ఎస్.కే అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, కోటేశ్వరరావు భార్గవ్, మత్స్యకారులు పాల్గొన్నారు.

# పోడు సాగు భూములను పరిశీలించిన ఐటీడీఏ ఏపీవో





## పోడు సాగు రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.. ఏపీవో డేవిడ్ రాజ్..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో పోడు సాగుభూములను గురువారం ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ అటవీ శాఖ- విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ఎఫ్ఆర్ఓ పట్టాలు అందించిందని, సాగు భూములకు నీటి కొరత ఉందని నీటి బోర్లు వేసి నెలల గడుస్తున్నాయని, విద్యుత్ సరఫరాకు అటవీ శాఖ అధికారుల నుండి అనుమతులు లేక ఇబ్బందులు పడుతున్నామని సాగు రైతులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ అమరేంద్ర సింగ్, విద్యుత్ శాఖ ఏడిఈ రవికుమార్ తో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ పోడు సాగుదారులు విద్యుత్ సరఫరా కొరకు గ్రామ సభ ఏర్పాటు చేసుకొని తీర్మానాన్ని ఐటిడిఏ కార్యాలయానికి అందజేస్తే ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో చర్చించి విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రామంలో జేవియర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేసిన విద్యుత్తు లైన్, బోరుబావులను పరిశీలించారు. రైతులు గ్రామంలో సామూహిక వ్యవసాయం చేస్తున్నామని, ఐటీడీఏ ద్వారా. రుణాలు మంజూరు చేయించి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు. ఏజెన్సీ గ్రామాలను అభివృద్ధి చేయడమే ఐటీడీఏ ముఖ్య ఉద్దేశమని, గ్రామ రైతులు సామూహిక వ్యవసాయం చేయడం అభినందనీయమని వారందరికీ ప్రోత్సాహకం అందించి, వెంకటాపురం గ్రామాన్ని ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ సాయి తరుణ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆదినారాయణ, పోడు సాగు రైతులు చింతం నరసింహ, జవ్వాజి భద్రం, విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్ సంజీవరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్

## అభినందించిన ఎమ్మెల్యే పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గురువారం డిసిహెచ్ఎస్ రవిబాబు పర్యవేక్షణలో, వైద్యశాల సూపర్డెంట్ ముక్కంటి శ్వరరావు ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. వైద్యుల బృందం ఈ ఆపరేషన్ వైద్యశాలలో అందుబాటులో ఉన్న పరికరాలతో ఈ ఆపరేషన్ విజయవంతం చేశారు. ఇద్దరు మహిళలకు ఈ ఆపరేషన్ పూర్తి చేశారు. కాగా ఈ వైద్యశాలలో గత 12 సంవత్సరాల నుండి ఎటువంటి ఆపరేషన్ చెయ్యకపోవడం గమనార్హం. ప్రస్తుత వైద్యశాల సూపర్డెంట్ జిల్లా అధికారి సహకారంతో ఈ ఆపరేషన్ విజయవంతం చేయడంతో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు. మండల ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వ వైద్యశాలలో అవసరమైన వారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయనున్నట్లు వైద్యశాల సూపరిండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రామకృష్ణ ఎమ్మెస్, డాక్టర్ మల్లేష్ అంతేషియా , నర్సింగ్ సూపర్డెంట్ ఝాన్సీ ,నర్సింగ్ అధికారులు ఎం పద్మ ,సిహెచ్ పద్మ, రేణుక, నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలించిన చర్చలు... పెరిగిన ధాన్యం ట్రిప్పు ధరలు



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందులోని లారీ లైన్ బండి యాజమాన్యాలకు యూనియన్ ప్రతినిధులకు మధ్య జరిగిన చర్చలు ఫలించడంతో లారీ డ్రైవర్లకు దాన్యం ట్రిప్పు మామూలు పెరిగాయి. ఇల్లందు నుండి వివిధ ప్రాంతాలకు ధాన్యం (వడ్లు)రవాణా చేస్తున్న లైన్ బండి లారీ డ్రైవర్లకు రూ 700 ల నుండి రూ 800 లకు ట్రిప్పు మామూలు పేరిగాయిని యూనియన్ నాయకులు తెలిపారు.వేతన ఒప్పందం కొరకు గురువారం ఇల్లందు డి బ్లాక్ లో లైన్ బండి లారీ యజమానులకు, తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్టియు) ప్రతినిధులకు మధ్య చర్చలు జరిగాయని తెలిపారు.బొగ్గు తోలకాలు లేనందున వేతన ఒప్పందం వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.ఈ చర్చల్లో ఇల్లందు లారీ లైన్ బండి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిబాబు అధ్యక్షులు ఎస్.కె.మౌలాన, ఎం.డి. రహీముద్దీన్, ఎం.డి. రషీద్, దద్దు, ఖాజా, జమీన్, నూరుద్దీన్, షైన్ బాయ్, షబ్బీర్, సతీష్, భూషణం, పవన్, యూనియన్ ప్రతినిధులు తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్టియు)రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డి. మోహన్ రావు, మోత్కూరి మల్లికార్జున రావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి, యూనియన్ జిల్లా నాయకులు డి. నూనేశ్వరరావు, రేసు అంజయ్య, పాలెపు రవి,రేసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలు ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన టేకులపల్లి లోని కేజీబీవీ పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి, కాంట్రాక్ట్ ప్రాతిపదికన బోధ నేతల సిబ్బంది సేవలు వినియోగ నిమిత్తం ,అర్హులైన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరించబడునని మండల విద్యాశాఖ అధికారి అజ్మీర. జగన్ గురువారం తెలిపారు. అర్హులైన మహిళ అభ్యర్థులు టేకులపల్లి మండల విద్యాశాఖ ఎంఆర్సి కార్యాలయంలో ఈనెల 8 తేదీ నుండి 11 వ తేదీ వరకు దరఖాస్తు స్వీకరించబడునని ,అభ్యర్థులు తమ వెంట తీసుకురావాల్సిన జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ సంతకం తప్పనిసరిగా చేయించవలెనని, అట్టి దరఖాస్తులను మాత్రమే స్వీకరించబడుతుందని ,గెజిటెడ్ సంతకము లేని దరఖాస్తులను స్వీకరించబడదని తెలిపారు. పగలువాచ్మెన్, అటెండర్ పోస్టు ,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయటం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఎస్ ఎస్ సి పాసై ఉండాలని, తమ వెంట ఎస్ఎస్ సి ఉత్తీర్ణత పాస్ మెమో, బయోడేటా ఫామ్, ఎస్ ఎస్ సి సర్టిఫికెట్ జిరాక్స్, కులము సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్ తహసిల్దార్ జారీ చేయబడినవి తీసుకురావాలని కోరారు.

# మొక్కజొన్న క్వింటాకు రూ 2290 రేటు ఖరారు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండల కేంద్రంలో వ్యాపారస్తులు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో గురువారం మొక్కజొన్న క్వింటాకు రూ 2290 రేటు ఖరారైంది.ఈ సమావేశంలో గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ ఎర్రయ్య, సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు వీసి దొర, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గోవింద నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక వ్రతాలు.. చైర్మన్ రామభద్రం



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని మందలపల్లి రహదారిలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో నేడు సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహించబడతాయని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పూజా సామాగ్రిని ఎవరికి వారే తీసుకొచ్చుకోవాలన్నారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ క్రమంలోనే కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దివ్యాంగుడి పుట్టినరోజున రక్తదానం చేసిన తోటి స్నేహితులు





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీకి 13వ వార్డుకు చెందిన మేకల రాజు గత ఏడాది ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రాజు బ్రతికి ఉండగా ఆయన జన్మదిన వేడుకలను ప్రతి ఏటా స్నేహితులందరూ కలిసి ఎంతో ఘనంగా జరుపుకునేవారు. ఏడాది గడిచినా స్నేహితుని మరణాన్ని జీర్ణించుకోలేకపోయిన స్నేహితులు రాజు పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా జరుపుకొని తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఖమ్మం టిఎస్సిఎస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రక్తదానం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ విజయవంతం- దళితరత్న మేకల శ్యామ్



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఎస్సీ వర్గీకరణ సంబంధించి సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో కొత్తగూడెంలో నిర్వహించిన ఎస్సీ వర్గీకరణ సభ విజయవంతమైందని టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దళితరత్న మేకల శ్యామ్ అన్నారు. టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజన్న నాయకత్వంలో టిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరినోల్ల బాలరాజు మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా, కొత్తగూడెం పట్టణ ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నాయకుడు,గుండా రమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎస్ సి వర్గీకరణ విజయోత్సవ సభను, విజయవంతంగా జరుగుటకు, పెద్ద ఎత్తున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీగా తరలి వచ్చిన మాదిగ, మాదిగ ఉపకులాల నేతలు, కార్యకర్తలు, వివిధ వర్గాలను నేతలందరికీ సామాన్య కార్యకర్తలందరికీ ధన్యవాదాలను తెలిపారు. సభకు అన్ని రకాల సహకారం అందించిన వివిధ వర్గాల పెద్దలకు, ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు.

# పట్వారి గూడెం శివాలయా అభివృద్ధికి రూ 25వేలు వితరణ చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శివాలయానికి అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం రూ 25వేలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ క్రమంలోనే ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చాకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల మహాసభను జయప్రదం చేయండి




**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 26వ తేదీన జనగానున్న సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయాలని చర్ల శాఖ కార్యదర్శి దొడ్డిహరి నాగ వర్మ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని బిఎస్ రామయ్య భవన్లో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తూ కుట్ర రాజకీయాలను ఎప్పటికప్పుడు ఛేదించుకుంటూ ప్రజా క్షేత్రంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఎం పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిపే మండల మహాసభ పండగ వాతావరణం జరపాలని ఆయన కోరారు. తొమ్మిదవ మహాసభ లో ప్రతీ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. చర్ల శాఖ సభ్యులతో సహా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల కార్యదర్శులు, సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అన్ని ప్రజా సంఘాల నాయకులు పార్టీ అభిమానులు ఈ మండలం మహాసభకు హాజరై ప్రజలలో నూతన ఉత్తేజాన్ని తీసుకువచ్చి పార్టీని బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలు సమన్వయంతో మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. మహాసభ నాటికి మండల కేంద్రం అరుణ తోరణాలతో ఎరుపెక్కాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు, సీనియర్ నాయకులు కొంగురు రమణారావు, బి నవీన్ మండల కమిటీ సభ్యులు బందెల చంటి, సిఐటియు నాయకురాలు రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సిడిఎంఏ ఆదేశాలు బేఖాతరు చేసిన ఆర్డిఎంఏ

### తూతూమంత్రంగా సంత టెండర్ల అవకతవలపై విచారణ

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన యెర్రా కామేష్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీలో వారాంతపు సంత టెండర్లలో జరిగిన అవకతవలపై గురువారం కార్యాలయంలో జరిగిన విచారణ ప్రక్రియ సరైన పద్ధతిలో జరగలేదని సిడిఎంఏ ఆదేశాలను ఆర్డిఎంఏ బేఖాతరు చేశారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. విచారణ సంధర్భంగా మున్సిపల్ కార్యాలయంలో హాజరైన యెర్రా కామేష్ మాట్లాడుతూ టెండర్ల విచారణకు స్వయంగా ఆర్డిఎంఏ వెళ్లి విచారణ చేయాలని సిడిఎంఏ నుండి లిఖిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆర్డిఎంఏ తన కార్యాలయ సూపరింటెండెంట్ ను విచారణకు పంపించారని తెలిపారు. విచారణ మున్సిపల్కార్యాలయంలో సరైనపద్ధతిలో జరగలేదని, దీనిపైమళ్లీ సిడిఎంఏకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. విచారణకు ఆర్డిఎంఏ గైర్హాజరుకు అతనిపై కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ నిధులు, కార్యాలయానికి వచ్చే ఆదాయం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, అవినీతిపరుల ఆటలకు అడ్డుకట్ట వేసేందుకు, ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారాకాకుండా అక్రమపద్ధతిలో జరిగిన సంతటెండర్ అంశంపై పోరాడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాధిక్ పాషా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కోరం చెంతకు పూసపల్లి సమస్యలు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండల పరిధిలోని పూసపెల్లి గ్రామ సమస్యలను ఆ ప్రాంతవాసులు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు వారు చెప్పిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మారేపల్లి కుమారస్వామి, సకినాల రాజేశ్వరరావు, గంగుల రఘుబాబు,మేకల శంకర్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి భాస్కర్ నాయక్





### సిబ్బంది విధులకు సకాలంలో హాజరుకావాలని సూచన

### రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా నడచుకోవాలని హితవు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి ఎల్ భాస్కర్ నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా ల్యాబ్, ఫార్మసీని రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడారు.వారికి ఆరోగ్య కేంద్రంలో ఇన్ పెషేంట్స్, అవుట్ పేషంట్స్ కు అందుతున్న వైద్య సేవలపై ఆరాతీసారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, సమయ పాలన తప్పకుండా పాటించాలని చెప్పారు. వైద్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా మాట్లాడాలని తెలిపారు.అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.గత కొంత కాలంగా మండల ప్రజలకు దంత సేవలు అందుబాటులో లేవని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు భాస్కర్ నాయక్ కు తెలపడంతో దంత వైద్య నిపుణులను నియమిస్తామని తెలిపారు. మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే లక్ష్యంతొ పిహెచ్సిని సిహెచ్సిగా అప్ గ్రేడ్ చేయబోతున్నామని, త్వరలోనే సిహెచ్ సి కి సంబందించిన పూర్తి వివరాలు తెలియ పరుస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం వెంకటేశ్వర్లు, రాహుల్ రాజ్, ల్యాబ్ టెక్నీషియర్ జగదీశ్,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## యాష్ ప్లాంట్ గిరిజన కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలి : పొనిశెట్టి వెంకటేశ్వర్లు




**పాల్వంచ,సూర్య (మేజర్సా న్యూస్)–** పాల్వంచ కేటిపిఎస్ ప్లాంట్ గేటు ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్న గిరిజన కాంట్రాక్టర్లకు బీజేపీ పార్టీ తరుపున మద్దతు తెలిపిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అనంతరం దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతు ప్లాంట్ చుట్టు పక్కల కాలుష్య గ్రామాలు అయిన కారకవాగు, సూరారం,పూనుకుల,పుల్లాయిగూడెం గ్రామాలకు చెందిన చదువుకున్న నిరుద్యోగ గిరిజన యువకులు బ్రతుకు తెరువుకోసం ప్రక్కనే ఉన్న కేటిపిఎస్ లో ఉద్యాగాలు రాకపోవడంతో కేటిపిఎస్ నుండి వెలువడే బూడిద తరలింపుకు ప్రభుత్వం నుండి అన్ని రకాల కాంట్రాక్టర్ లైసెన్సు లు పొంది గత అనేక సంవత్సరాలుగా పాండ్ యాష్ తరలింపుకు కాంట్రాక్టర్ పనులు చేసుకుంటు సుమారు 80 మంది జీవిస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వాలు గతంలో గిరిజనేతరులకు ఈ పాండ్ యాష్ తరలింపు కు అనుమతులు ఇవ్వడం తో కొందరు ఈ కేటిపిఎస్ కాలుష్య గ్రామాలకు సంబందించిన గిరిజన కాంట్రాక్టర్ లు హై కోర్ట్ లో కేసు వేసి ఈ కాలుష్య గ్రామాలు పూర్తిగా 1/70 యాక్టు పరిధిలో ఉన్నాయి కాబట్టి కేవలం ఈ పాండ్ యాష్ తరలింపు కు సంబందించిన కంట్రాక్టర్ పనులు అర్హత కలిగిన కేటిపిఎస్ కాలుష్య గ్రామాల గిరిజనులకు మాత్రమే ఇవ్వాలని హై కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకున్నారు అని అన్నారు.కోర్టు ఆర్డర్ ప్రకారం కేటిపిఎస్ కాలుష్య గ్రామాల గిరిజన కాంట్రాక్టర్ ల గుర్తింపు ఐటిడిఏ పిఓ ఎంపిక చేస్తారు ఐటిడిఏ వారికీ సుమారు 77 దారకస్తులు వచ్చినాయి దానిలో ఐటిడిఏ వారు 39 మంది ని ఎంపిక చేసినారు కానీ టి ఎస్ జెన్కో యాజమాన్యం అటు ఐటిడిఏ వారి ఎంపికను రాష్ట్ర హై కోర్టు ఆర్డర్ ను పక్కన పెట్టి అధికార పార్టీ నాయకుల ఒత్తిడి తో కొందరికే పాండ్ యాష్ తరలింపు పనులు కట్టచెప్పినారని అన్నారు.తక్షణమే జెన్కో ఉన్నత అధికారు న్యాయబద్దంగా అన్ని అర్హతలు ఉన్న గిరిజన కాంట్రాక్టర్ లకు పాండ్ యాష్ పనులు ఇవ్వాలని లేని యడల గిరిజన కాంట్రాక్టర్లు చేసే పోరాటానికి బీజేపీ పార్టీ తరుపున పూర్తి మద్దతు ఇస్తామని అన్నారు.ఈకార్యక్రమం లో భట్టు పాషా, భట్టు సీతారాములు, భట్టు అశోక్, భట్టు కృష్ణ, భట్టు గాంధీ, భట్టు జవర్ లాల్, భట్టు శ్రీకాంత్, దర్మసోత్ చందర్, భట్టు వీరు, భట్టు హరీష్,అర్హత పొందిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హద్దులు మీరి వైద్యం చేస్తే చర్యలు తప్పవు

### వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** ఆర్ఎంపీలు పరిధి దాటి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ హెచ్చరించారు. గురువారం చర్ల మండల పరిధిలో ఆర్ఎంపీ, పిఎంపి లకు అవగాహనా కల్పించేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతీ ఆర్ఎంపీ తమ వద్దకు వచ్చే రోగుల వివరాలను తప్పకుండా రిజిస్టర్ లో నమోదు చేయాలని కోరారు. వచ్చీరాని వైద్యం చేసి విషమ పరిస్థితుల్లో చేతులెత్తేయడం వల్ల రోగులు ప్రాణాపాయ స్థితిలోకి నెట్టబడుతున్నారన్నారు. అత్యుత్సాహంతో తమకు తోచిన వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. సిఆర్ కాలనీకి చెందిన యువతి మృతి చెందిన ఘటనలో ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయకుండా ఆర్ఎంపీలే ముందుగా వైద్యం చేయడంపై మండిపడ్డారు. ఇప్పటికే చాలాసార్లు హెచ్చరించామని ఇకపై హెచ్చరికలు ఉండబోవని ప్రథమ చికిత్స కేంద్రాలను మూసివేయడం జరుగుతుందన్నారు. అధిక మోతాదులో యాంటీబయాటిక్ లు, స్టెరాయిడ్లను వినియోగించ వద్దని అవి వాడడం వల్ల రోగులు ప్రమాదకర స్థితిలోకి నెట్టబడతారన్నారు. కొంతమంది ఆర్ఎంపీలు సరైన ధృవీకరణ పత్రాలు లేకుండానే హద్దులుమీరి వైద్యం చేస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పట్టణాలకు చెందిన ఎంబిబిఎస్ డాక్టర్ల పేరుతో బోర్డులను ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న ఆర్ఎంపీలే చికిత్స చేయడం తగదన్నారు. రోగికి సెలైన్ బాటిల్, యాటీబయాటిక్ ఇంజెక్షన్లు ఏ పరిస్థితుల్లో ఇస్తారో తెలుసా అని సమావేశానికి హాజరైన ఆర్ఎంపీలను అడుగగా వారు ఎవరూ సమాధానం చెప్పలేదు. ఆర్ఎంపీలు తమ సమస్యలను తెలపాలని కోరగా కొయ్యూరుకు చెందిన ఆర్ఎంపీ గతంలో తనకు ఎదురైన సంఘటనను గురించి వివరించాడు. తాను ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమని సూచించిన పేషెంట్ కు మండల కేంద్రంలోని ఆర్ఎంపీ మూడు రోజులు చికిత్స చేసాడని ఇది సాటివారే ఇలా ప్రవర్తించడం వల్లనే తమకు చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తంచేశాడు. కాగా చర్లలో సుమారు 80 మంది ఆర్ఎంపీలు ఉండగా ఈ సమావేశానికి మాత్రం 20 మంది మాత్రమే హాజరవడం గమనార్హం. మిగతావారు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి తాము నిర్వహిస్తున్న క్లినిక్ లలో రోగులకు యధావిధిగా వైద్యం చేస్తూ సమావేశానికి గైర్హాజరయ్యారని సమాచారం. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలను పెడచెవిన పెట్టి యధావిధిగా దందాను కొనసాగిస్తున్న ఆర్ఎంపీలపై ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## వన దేవతలను అపహాస్యం చేస్తున్న నిర్వాహకులు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** – తమ స్వలాభం కోసమో లేక ఇతరుల మెప్పు కోసమో తెలియదు గాని స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీ జేకె 5 ఓసి కి వెళ్లే దారిలో గతంలో ఎవరో సమ్మక్క సారక్క గద్దెలను ఏర్పాటు చేసి మర్చిపోయారు. ప్రతి రెండు ఏళ్లకు ఓసారి వచ్చే సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో మాత్రమే ఇక్కడ పూజలను జరిపి మిగతా రోజులు పట్టించుకోలేకపోవడంతో ఆ ప్రాంతం చెత్తాచెదారంతో నిండిపోయి భక్తజనులను విస్మయానికి గురిచేస్తుంది. ఎంతో భక్తి శ్రద్ధతో సమ్మక్క సారలమ్మ గద్దెలను స్థాపించిన నిర్వాహకులు జాతర ముగిసిన తర్వాత అటువైపు కన్నెత్తైనా చూడటం లేదని,వన దేవతలను అపహాస్యం చేసినట్లే నని అనుకుంటున్నారు. మరో నాలుగు నెలల్లో సమ్మక్క సారలమ్మ జాతర ఉంది కాబట్టి స్థాపించిన నిర్వాహకులు మేల్కొని గద్దెల వద్ద చెత్తాచెదారాన్ని తీసివేసి భక్తుల మెప్పు పొందాలని కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అడ్రస్ లేని అభివృద్ధి పథకాలు

### సిపిఐ ఎంఎల్ నాయకుడు పండూరి వీరబాబు..



**దమ్ముపేట సూర్య (మేజర్ న్యూస్)** – కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం కావస్తున్న ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీల అమలకు నోచుకోలేదని మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుడు పండూరి వీరబాబు ఆరోపించారు. మాటలకే కానీ చేతలు లేని ప్రభుత్వంతో ప్రజలు విసిగి పోయారని విమర్శించారు. మండల కేంద్రంలోని మల్లారం కాలనీ పరిసర ప్రాంతాలలో సిసి రోడ్లను నిర్మాణం చేసి డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. అవగాహన లేకుండా సీసీ రోడ్లు పోయటం పట్ల వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు బయటకు వెళ్లకుండా నీరు ఇళ్లలోకి చేరుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్లతోపాటు డ్రైనేజీ వ్యవస్థను నెలకొల్పి పైపులను అమరిస్తే వర్షపు నీరు ఆగకుండా బయటికి వెళు తుందని ఆయన అన్నారు.ఉత్తుత్తి వాగ్దానాలు చేసి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేసి ప్రజా సంక్షేమానికి కృషి చేయాలన్నారు.

## పిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)**– పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చైతన్య తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పీహెచ్సీ పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు, రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాభవాని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక లాభాలు రావాలంటే మునగ సాగు చేయాలి



స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విద్యాచందన



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)**– మునగ తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని భద్రాద్రికొత్తగూడెం స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ విద్యాచందన అధికారులను ఆదేశించారు.గురువారం పినపాక మండల కేంద్రంలో గల రైతు వేదికలో వేదికలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. మునగ సాగు వల్ల వచ్చే లాభాలను రైతులకు వివరించారు. రైతులు మునగ పంట సాగు చేయాలని అధికారులు పూర్తిస్థాయిలో రైతులకు వివరించాలని తెలిపారు.అధిక ఆదాయాన్నిచ్చే మునగ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. రైతులు వేసవిలో వ్యవసాయ భూములు ఖాళీగా ఉంచకుండా మునగ సాగు చేయాలని, దీని ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. మునగ ఆకు పొడికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. మొదటి విడతలో జనవరి నెలలో రైతులు మునగ సాగు చేపట్టే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ,తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీఓ వెంకటేశ్వరరావు , ఏపీవో వీరభద్ర స్వామి, పినపాక కరక్ కూడా మండలాల ఉపాధి హామీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రతిఘటన ఉద్యమ నేతల ఆశయ సాధన కోసం పోరాడుదాం

### సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** – ప్రతిఘటన పోరాటంలో అమరత్వంపొందిన చంద్ర పుల్లారెడ్డి, బాటన్నల ఆశయాల సాధన కోసం పోరాడుదామని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, మండల కార్యదర్శి అరేం నరేష్ పిలుపునిచ్చారు.అమరవీరుల వర్ధంతి సభల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి, బాటన్నస్తూపాలపై జెండాలు ఎగరవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం ,భుక్తికోసం, ఈ దేశ ప్రజల విముక్తి కోసం, నిత్యం ప్రజల కోసం పనిచేస్తూ దోపిడి వ్యవస్థ రద్దు కావాలని, అసమానతలు లేని సమాజం కోసం నక్సలబరిలో పారిన 11 మంది అమరుల రక్తం పల్లె పల్లెకు పాకిందని, శ్రీకాకుళం గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో నవంబర్ నెలలోనే చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామ నరసయ్య ,నీలం రామచంద్రయ్య ,వెంకటాపు సత్యం, ఆదిపట్ల కైలాసం, పంచాది కృష్ణమూర్తి ప్రజల కోసం ప్రాణాలర్పించారన్నారు. ఈ అగ్ర నాయకులంతా నవంబర్ నెలలోనే ప్రాణాలర్పించారని వీరి ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈనెల 8వ తేదీన కాచన పల్లి గ్రామంలో జరుగు అమరవీరుల వర్ధంతి సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాయని అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన వాగ్దానాలు అమలు చేయకపోగా ప్రశ్నించే గొంతు లపై ఉక్కు పాదం మోపుతూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యసారపు వెంకన్న, పర్షక రవి, గడ్డం లాలయ్య, పెండెకట్ల పెంటన్న, ఇసం మంగన్న, ఎస్ కె అజ్గర్, బానోతు లాలు,పాయం ఎల్లన్న, భుక్య వెంకన్న,పునేం పొట్టన్న, పునె%శ్% నరసన్న, కల్తి నరసింహారావు, తాటి రమేష్, కల్తి ప్రమోద్, వాగబోయిన బుచ్చయ్య, చింత నరసన్న, ఇసం సుధాకర్, ఇసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్స్, సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

### సేవాలాల్ సేన



**ఇల్లందు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)**– అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్స్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఇల్లందు ఎక్సైజ్ సిఐ కి సేవాలాల్ సేన, ఇల్లందు,టేకులపల్లి మండల అధ్యక్షులు భూక్య దేవ్ సింగ్ నాయక్, యువసేన అధ్యక్షుడు సురేష్ నాయక్ ప్రధాన కార్యదర్శి అంజి నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.అనంతరం సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోతు శివ నాయక్ మాట్లాడుతూ ఎమ్మార్పీ రేటును అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించడం జరిగిందని తెలిపారు. మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయని, వైన్ షాపుల గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పోడుస్తూ వారు గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారన్నారు.సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్ బీర్ బాటిల్ పై సుమారు రూ 50 నుండి 60 ల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారన్నారు. మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి దళిత కూలీ నాలి వ్యవసాయ కార్మిక ఇతర సామాజిక వర్గాలప్రజలపై అధిక భారం పడుతుందన్నారు. ఇల్లందు టేకులపల్లి శాఖ పరిధిలో ఉన్న మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అక్కడ 1/ 70 యాక్ట్ ,పీసా చట్టాలు అమలులో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్టు షాపుల ద్వారా నిరక్షరాశులయిన అమాయక గిరిజనులను ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైన్ షాపుల సిండికేట్ వ్యవస్థ లేకుండా చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే ప్రజలకు మద్యాన్ని చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయం పై స్పందించిన ఇల్లందు ఎక్సైజ్ సిఐ అన్ని షాపులపై చర్యలు తీసుకుంటానని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధరావతు కృష్ణ నాయక్, నరేష్ నాయక్, నాయక్, అంజి నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్యశాల, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



గిరిజన యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసిన టేకులపల్లి సిఐ సురేష్



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని బూసరాయి అనే గిరిజన గ్రామంలో పోలీస్ శాఖ, ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి సంఘమిత్ర ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. దట్టమైన అడవిలో సరైన వసతులు లేకుండా జీవిస్తున్న గొత్తి కోయ గిరిజన ప్రజల ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర తో కలిసి పోలీసుల బృందం అక్కడకు చేరుకుని వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. తదనంతరం టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీష్ గొత్తికోయ గ్రామ యూత్ కు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా తారాస పడితే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెడు అలవాట్లకి ఎవరు బానిస కాకుండా క్రీడలు ఆడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌పి గణేష్, పీహెచ్సీ సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు, నరేష్, ఏఎన్ఎం సుగుణ, విశ్వనాథం, శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.

# మెస్ చార్జీలు పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఉమ్మగని హరీష్




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల మెస్ చార్జీలను పెంచినందుకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మ గని హరీష్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఉమ్మగాని హరీష్ మాట్లాడుతూ 15 ఏళ్లుగా ఎదురుచూస్తు ఉన్న మెస్ చార్జీలు పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఏళ్ల గడిచినప్పటికీ నియమించని మండల విద్యాధికారుల( ఎంఈఓ ) లను నేడు రాష్ట్ర ప్రభుత్వం నియమించడం హర్షదాయకం అన్నారు. ఈ విధంగా నియమించడం ద్వారా పని భారం తగ్గి విద్యా వ్యవస్థ మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని, ముఖ్య అతి ముఖ్యమైన నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల రియంబర్స్మెంటు ఫీజులు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతుందని రాబోయే పది రోజుల్లో విద్యార్థులకు శుభవార్త తెలియజేస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సాయి, విష్ణు, గని, ప్రవీణ్, శివ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను ప్రోత్సహిస్తుంది

చేప పిల్లలు పంపిణీలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్

మత్స్యకారులకు 45750 చేప పిల్లలు పంపిణి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను అన్ని విధాల ఆదుకుంటుందని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో మండలానికి చెందిన మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని ఏడు చెరువులకు సుమారు 45750 చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులైన మత్స్యకారులు చేప పిల్లలను జాగ్రత్తగా పోషించాలని,తద్వారా మత్స్యకారుల అభ్యున్నతి సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షను అందుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ఆమోదయోగ్యకరమైన పథకాలను ప్రవేశపెట్టారని, సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, తహశీల్దార్ స్వాతి బిందు, సూపర్నెంటెంట్ తాళ్లూరి రవి,ఆర్ఐ తిరుపతి రావు, ఎంపిటి తులసిరామ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, ధారావత్ రాంబాబు, వేల్పుల నరసింహారావు, సున్న కృష్ణయ్య,కొదుమూరి కోటేశ్వరరావు, నవీన్ రాథోడ్, మద్దిశెట్టి వంశీ, అమ్మనాయక్, కొలిపాక వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరరావు, రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేస్ నమోదు చేయాలి



**కరకగూడెం, సూర్య ( మేజర్ న్యూస్ )–** మండలంలోని అధికారులపై అనుచిత వాఖ్యలను ఖండిస్తూ కరకగూడెం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎంపిడిఓ దేవవర కుమార్ కు వినతిపత్రం అందించారు.అక్కడనుండి బారి ర్యాలితో తాహసిల్దార్ కార్యాలయం కు చేరుకుని తహసీల్దార్ నాగ ప్రసాద్ కు ఏజెన్సీ ప్రాంతంలోనీ అక్రమ కట్టడాలు నిలిపివేయాలని, గిరిజనేతరులకు ఇంటి నంబర్స్ ఇవ్వకూడదని, అక్రమ కమర్షియల్ కాంప్లెక్స్ ను సీజ్ చేయాలనీ వినతి పత్రం అందజేశారు. మండల అధికారులపై దురుసుగా ప్రవర్తించిన బూరుగడ్డ రవి పై 24 గంటలలో చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు వాసం రామకృష్ణ, నరేందర్, తుడందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి,గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా నరసింహారావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గలి ఆర్ కె దొర,మండల అధ్యక్షుడు గొగ్గలి రవి , జేఏసీ అధ్యక్షులు పోలె బోయిన వెంకటనారాయణ , సభ్యులు ఈసం స్వామి, ఊకే సారయ్య పోలబోయిన రామారావు చందా శ్యాంసుందర్ , గొగ్గల సాగర్ గొగ్గల సతీష్, ఆదార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తొలెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై గళం ఎత్తిన జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు

పరిష్కారానికి సానుకూల దిశగా జిల్లా కలెక్టర్..



**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లాకావత్ వెంకటేశ్వర్లు అనేక సమస్యలను జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ భద్రాచలంలో ఉన్న మొబైల్ కోర్టుకు జడ్జిని నియమించాలని డిమాండ్ చేసారు. ఐటిసి పి ఎస్ పిడిలో జీవనోపాధి కల్పిస్తూ పరిశ్రమలు నిర్వహించడానికి అవకాశం కల్పించాలని సివిల్, నాన్ సివిల్ టెండర్ పనులలో గిరిజనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అధికంగా గిరిజనులు హరిజనులు ఉన్నారు కాబట్టి జిల్లాకు ఒక ఎస్సీ, ఎస్టీ, కోర్టు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సూచించారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వ తరపున ప్రోత్సాహాన్ని తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసులలో బాధితులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రోత్సాహాన్ని ఉపశమనం, పునరావాసం త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న త్వరగా మంజూరయ్యే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సిఫార్సు చేసారు.

# రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గోపాల్ రెడ్డి



**జూలూరుపాడు సూర్య(మేజర్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు లేళ్ల గోపాలరెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఆశయ సాధనలో ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ,ప్రగతి పథంలో దేశంలోనే ప్రథమ స్థానంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తూ, రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని,రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన జెడిఎ శ్రీనివాస్





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని ప్రతి ఉప మార్కెట్ యార్డును వరంగల్ మార్కెటింగ్ జేడీఏ శ్రీనివాస్ పరిశీలించారు.మార్కెట్ కు కేటాయించిన పది ఎకరాల స్థలాన్ని శ్రీనివాస్ ఇతర అధికారులతో కలిసి కలియతిరిగారు. పరిశీలించారు. మార్కెట్ యార్డ్ కు పత్తి అధిక స్థాయిలో వస్తున్నందున రైతులకు కార్మికులకు సరైన సదుపాయాలు లేకపోవడం లోటని అన్నారు.ఉన్నత అధికారులకు యార్డు అభివృద్ధికి ప్రతిపాదనలు తీసుకువెళ్తామని,మార్కెట్ అభివృద్ధిపై దృష్టి పెడతామని అన్నారు.రైతులు తమ పంటలకు అధిక ధర లభించడం కొరకు తేమ శాతం తక్కువగా ఉన్న పత్తిని మార్కెట్ కు తీసుకురావాలని, తేమశాతం తక్కువగా ఉన్న పంటకు అధిక ధర లభిస్తుందని రైతులకు తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి,ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా ను జయప్రదం చేయండి





సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఎస్సీ కేఎస్ పిలుపు.

కాంట్రాక్టు కార్మికుల కు ఇఎస్ఐ కార్డులు వెంటనే ఇవ్వాలి.

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–కాంట్రాక్టు కార్మికులకి ఇఎస్ఐ కార్డులు , ప్రతీ నెలా 7 తేదీ లోపే జీతాలు చెల్లించాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, ఎస్సీకెఎస్ సహాయ కార్యదర్శి భూక్యా రమేష్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఇఎస్ఐ కార్డులు ఇస్తామని చెప్పి కాంట్రాక్టు కార్మికులను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన జేబీసీసీఐ సమావేశంలో నిర్ణయం చేసి సింగరేణి యాజమాన్యానికి చెప్పినప్పటికీ నేటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. ముందుగా కాంట్రాక్టర్లకు ఇ ఎస్ ఐ కార్డులు ఇవ్వాలంటే ఆరు నెలల కంట్రిబూషన్ ఇవ్వాలని నిర్ణయం చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఎందుకు ఇవ్వడం లేదని అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అట్టి సమస్యల పరిష్కారం కోసం అధికారులకి వినతి పత్రాన్ని అందజేయాలని , కాంట్రాక్టు కార్మికుల వద్ద నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శ్యామ్, లిక్కీ బాలరాజు, నందిపటి రమేష్,సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్సి కేఎస్) నాయకులు భాస్కర్, గుగులోత్ సక్రాం, కిషన్, ప్రభాకర్, లెనిన్, రమేష్, సంజీవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలకులకు ముందు చూపులేకనే పెరిగిన నిత్యావసర ధరలు

భారత జాతీయ మహిళా సమాఖ్య



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాలకుల అనుసరిస్తున్న విధానాల వల్లనే పేద మధ్యతరగతి ప్రజలు మూడు పూటలా కడుపునిండా తినే పరిస్థితి లేకుండా పోయిందని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ. ఆవేదన చెందారు.గురువారం మహిళా సమాఖ్య పట్టణ సమితి ఆధ్వర్యంలో 8వ వార్డు రాంనగర్ వీధి వ్యాపారస్తుల దగ్గర మహిళా సమాఖ్య సభ్యత్వం విస్తృతంగా ఇంటింటికి తిరిగి వీధి వ్యాపారస్తు ల దగ్గర సభ్యత్వం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ పాలకులకు ముందు చూపు లేకపోవడంతో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. విచ్చలవిడిగా నిత్యవసర వస్తువులపై, ధరలు పెంచుతూ సామాన్యులు మోయలేని భారం మోపుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. విచ్చలవిడిగా ధరలను పెంచుతూ సామాన్యులను దోచుకుంటున్నారని అన్నారు. పెరిగిన. టమాటా, కూరగాయలు గ్యాస్ వంటనూనెలు ఇతర నిత్యవసర ధరలను తక్షణమే తగ్గించే ప్రయత్నాలు చేయాలని లేని పక్షంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధరలు తగ్గేంత వరకు పోరాటాలు. ఉధృతం చేస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య పట్టణ నాయకురాలు కమటం ఈశ్వరమ్మ, గాలి పద్మ దాసరి లక్ష్మి భాను, ఉమారాణి, మంజుల, పద్మ, అనసూర్యమ్మ, కామిశెట్టి అప్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజల సహకరించాలి

కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి



కొత్తగూడెంఅర్బన్ ,సూర్య (మేజర్‌న్యూస్)– సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజల సహకరించాలని కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి కోరారు.గురువారం కొత్తగూడెం మున్సిపాలిటీ 35 వార్డులో కూలీలైన్, గాజుల రాజం బస్తీ లో ఇంటింటా కుల గణన సమగ్ర సర్వే కార్యక్రమంలో ఎన్యు మరెటర్స్, ఆర్పీలు వరాల రాజ్యలక్ష్మి, భాగ్య ప్రభుత్వ టీచర్ వాణీ లతో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ కులగన సర్వేలో సర్వే అధికారులు కుటుంబాల నుండి సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని కోరారు. సర్వే కు వచ్చిన అధికారులకు కుటుంబ సభ్యులు పూర్తిస్థాయిలో పారదర్శకమైన సమాచారం అందించాలన్నారు. ఇంటింటి సమగ్ర సర్వే ఈ నెల 21 వరకు కొనసాగుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్స్ సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు.

## డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల సంఘం లైబ్రరీ హాల్లో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ డిజిటల్ లైబ్రరీని ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి డిజిటల్ లైబ్రరీని కొత్తగూడెం బార్ అసోసియేషన్లో ప్రారంభించడం చాలా శుభపరిణామని న్యాయవాదులు డిజిటల్ లైబ్రరీని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తమ వృత్తి నైపుణ్యతను మెరుగుపరచు కోవచ్చునన్నారు. జూనియర్ న్యాయవాదులు సమయం వృధా చేయకుండా రెగ్యులర్‌గా డిజిటల్ లైబ్రరీలో వచ్చే తీర్పులను చదువుకొని తద్వారా వృత్తిలో మెలకువలను నేర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు గొల్లపూడి భానుమతి, ఏ.సుచరిత కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ఎం.డి.సాదిక్ పాషా, సందుపట్ల ప్రవీణ్ కుమార్, దూదిపాల రవికుమార్, పీపీలు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ అమలు చేయాలి

ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ అమలుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని హెడ్ ఆఫీస్, మెయిన్ హాస్పిటల్, బంగ్లోస్ వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయుసి నాయకులు మాట్లాడుతూ గతంలో కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సౌకర్యం కల్పించడానికి ఈఎస్ఐ ను అమలు చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని దానికి సంబంధించిన చర్యలు చేపట్టినప్పటికీ చాలా జాప్యం జరుగుతుందని విమర్శించారు. తక్షణమే ఈఎస్ఐ కి సంబందించిన వాటాను తక్షణమే యాజమాన్యం చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను సభ్యులను చేయాలని డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో, కొత్తగూడెంలో ఈఎస్ఐ హాస్పిటల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. అనేక దఫాలుగా ఈఎస్ఐ కు సంబంధించిన అధికారులు మరియు సింగరేణి అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల వద్ద నుండి అభిప్రాయ సేకరణ చేసి చాలా రోజులు అవుతుందని తక్షణమే ఈఎస్ఐ అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ ద్వారా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్, శంకర్, కళావతి, పద్మ ,లక్ష్మి, రంజిత్, చుక్కయ్య, రాజు, ఆదిలక్ష్మి, సుజాత, మణెమ్మ,విజయ్,వెంకన్న, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌జి డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా దివ్యాంగ కుటుంబానికి చేయూత




**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)-** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ డే,75వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలోని గీతా ఆశ్రమం దగ్గర దివ్యాంగ కుటుంబానికి ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్‌జిఎఫ్)ఆధ్వర్యంలో గురువారం నిత్యవసర సరుకులు అందజేశారు. కుటుంబానికి పెద్దదిక్కు లేక ముగ్గురు కుమార్తెలు కూడా దివ్యాంగులు కావడంతో, తల్లి కుమారి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం,ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు జ్యోతి రాణి, కళ్యాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ సిబ్బందిపై దాడికి పాల్పడిన కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం



**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్‌న్యూస్)-** లక్ష్మీదేవిపల్లిలోని శ్రీరామ చంద్ర డిగ్రీ కళాశాల సమీపాన మద్యం మత్తులో ఓ కానిస్టేబుల్ గిరిజన కళాశాల వసతి గృహం సిబ్బందిపై దాడికి పాల్పడి, విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేసిన ఘటనను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం పేర్కొన్నారు. సదరు కానిస్టేబుల్ పై జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. వసతి గృహంలో ఓఎస్ గా పని చేస్తున్న అన్వర్ పాషా పైన దాడి చేసి, మహిళా హాస్టల్ వంట సిబ్బందిపై దుర్భాషలాడి విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేసాడని, తాగిన మత్తులో బెల్ట్ తీసి కాసేపు హడావిడి సృష్టించాడన్నారు. ఏ కారణం లేకుండా హాస్టల్ పరిసరాలకు వచ్చి వీరంగం సృష్టించాడని, ఈ ఘటనపై తగు విచారణ జరిపి సదరు కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## సెక్యూరిటీ జీఎంగా భాద్యతలు చేపట్టిన చందా లక్ష్మీనారాయణ




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం సింగరేణిలో హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్‌లో ఏజిఎం(పర్సనల్) గా పనిచేస్తూ జిఎం(పర్సనల్) గా పదోన్నతి పొందిన చందా లక్ష్మీనారాయణని ఇటీవల యజమాన్యం జిఎం(సెక్యూరిటీ) గా నియమిస్తూ యజమాన్యం ఉత్తర్వులు జారీ చేయటం జరిగినది. ఈ నేపద్యం లో జిఎం(సెక్యూరిటీ) గా చందా లక్ష్మీనారాయణ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా అయన ఉన్నత యాజమాన్యానికి సెక్యూరిటీ విభాగముపై అపారమైన నమ్మకమున్నదని, యాజమాన్యం పూర్తి సహాయ, సహకారాలు తీసుకుని, యస్,పిసి విభాగము పతిష్ఠతకు కృషి చేస్తానని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ క్రమ శిక్షణతో పని చేస్తూ అధునాతన పరిజ్ఞానాన్ని పుణికి పుచ్చుకుని సింగరేణి ఆస్థులను, స్థలాలను కాపాడాలని కోరారు.

## క్యాజువల్ లీవులను వెంటనే జమ చేయాలి

### ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థలో కొత్తగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు సి.యల్( క్యాజువల్ లీవ్) మంజూరు కొరకు కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ కు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెమోరాండం అందజేశారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్లకు కొత్త 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో రిక్రూట్మెంట్ చేయడం జరిగిందని, వారిని అనివార్య కారణాలవల్ల విధుల నిర్వహణను తాత్కాలికంగా ఆపి మరల 2024 ఫిబ్రవరి ఐదవ తేదీన విధులలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. వారికి ఫిబ్రవరిలోనే 15 సిక్ లీవులు మంజూరు చేయడం జరిగిందని, కానీ క్యాజువల్ లీవులు 11 జమ కాలేదన్నారు. సర్క్యులర్ ప్రకారం ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు జనవరి ఫిబ్రవరి నెలలో నియమించబడినట్లయితే వారికి క్యాజువల్ లీవ్ 11 జమ కావాలని, కానీ అలా జరగలేదన్నారు. వారు ఫిబ్రవరి నెలలో నియమించబడిన కూడా వీరికి సిఎల్ లీవులు సాంక్షన్ కాలేదన్నారు. కావున రావలసిన 11 క్యాజువల్ లీవులను వెంటనే జమ చేయాలని ఐఎన్టియుసి ద్వారా జీఎం కు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్ సంగారావు( సాగర్) జూనియర్ అసిస్టెంట్ లు లక్ష్మణరాజు, అరవింద్, కిషోర్, సత్యనారాయణ, స్వప్న, సుజిత, మౌనిక విజయ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ఐఎన్ టియుసి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఇటీవల జరిగినటువంటి జిహెచ్ఎంసి స్టేట్ మీట్ సికింద్రాబాద్ ఈత పోటీలలో కొత్తగూడెం ఏరియా కి చెందిన సివిల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న మంగ రమేష్ కుమారుడు మంగ ప్రవీణ్ స్విమ్మింగ 30-35 ఏజ్ క్యాటగిరి లో 100 మీటర్స్ బ్యాక్ స్ట్రో గోల్డ్, 400 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో సిల్వర్ , 100 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. ఇతను గతంలో అథ్లెటిగ్గా, ప్రస్తుతం హైదరాబాద్ లో స్విమ్మింగ్ కోచ్ గా సేవలంది స్తున్నారు. అదేవిధంగా ఎస్ శ్రీనివాస్ రెడ్డి సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో డాక్టర్ గా విధులు నిర్వహిస్తూనే క్రీడల పట్ల మక్కువతో ఈత పోటీల్లో పాల్గొన్నారు. 55-59 క్యాటగిరి లో బ్యాక్ 50 మీటర్స్ లో గోల్డ్ మెడల్ ,100 మీటర్స్ సిల్వర్ మెడల్ ,బ్రెస్ట్ స్ట్రోక్50,100 మీటర్స్ లో సిల్వర్ మెడల్స్ ,బటర్ఫ్లై 50 మీటర్స్ లో బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగింది. ఐఎన్ టియూసి కొత్తగూడెం ఉపాధ్యక్షుడు రజాక్ ముఖ్య అతిథిగా పాల్గొని సింగరేణి వే కాకుండా ఇంతటి ప్రతిపను కనపరిచిన శ్రీనివాస్ రెడ్డి ,ప్రవీణ్ లను అభినందిస్తూ మరిన్ని పథకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్రీడాకారులు నాగమోహన్, సాగర్, సిహెచ్ కుమార్, గౌస్, భీముడు, ఎంపీటీసీ రుక్మిణి, సకినాల సమ్మయ్య, గోల్కొండ నవీన్,పాకసత్యనారాయణ, జాడి ప్రసాద్, విప్లవ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, వసంత్, జైలవద్దీన్, రియాజ్ రియాజ, అమృత లాల్,చందులాల్, మంగ రమేష్, మహేష్, అనుకురాజ, రమాకాంత్, గోపాల్, నరసింహ రావు, ఏడుకొండలు, సత్యశివరావు, రాము, అతర్, సైమన్, శ్రీనివాస్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు అధికారులతో సమావేశం





### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే

### సర్వే నమోదు వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే

**జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్)-** మండల తహసిల్దార్ కార్యాలయంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఇరిగేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జె కాశయ్య, మండల తహసిల్దార్ స్వాతి బిందు, ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు,సీతారామ ప్రాజెక్టు ఈఈ అర్జున్,డి ఈ చంద్రశేఖర్, ఇరిగేషన్ అధికారులతో సమావేశం అయ్యారు. బొజ్యా తండా పంచాయితీ పుల్లుడుతండా గ్రామాలకు చెందిన రైతులు ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములు సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో కోల్పోయరని,వారికి ఇంతవరకు ఎలాంటి నష్ట పరిహారం అందలేదని అధికారులకు వివరించారు.భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మండలంలో అధికారులు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వే ఏ విధంగా జరుగుతుందో ఏన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని, అధికారులు అడిగిన ప్రశ్నలకు ప్రజలు సరైన సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ తిరుపతిరావు, సూపర్నెంట్ రవి,ఎంపిఓ తులసిరామ్, ఎపిఓ రవి కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు, వేల్పుల నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరావు, కొలిపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## -ఎంపీడీఓ. యం. యర్రయ్య

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమా ణాలు పాటించాలని నేలకొ ండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య ఆదేశించారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసు కున్నారు. మండలం లోని ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాలను గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మధ్యాహ్న భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన ఏర్పాట్లు ను పరిశీలించారు.ఆయన వెంట మండల విద్యాశాఖాధికారి . బి.చలపతిరావు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వడ్డే జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటు బాధిత కుటుంబానికి గ్రామస్తుల సహకారం!

## -రూ2 లక్షలు కుటుంబానికి అందజేసిన యువకులు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలోని అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన చింతల లింగస్వామి, ఆయన కుమార్తె కావేరి గత నెల 22న పిడుగుపాటుకు గురై తండ్రి కుమార్తె మృతి చెందారు. లింగస్వామి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన కన్నెబోయిన నాగేశ్వరరావు వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి దాతల సహకారం కోరారు. దీంతో గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వ్యక్తులు,వివిధ హోదాలో ఉన్న నాయకులు అందరి సహకారంతో రూపాయలు రెండు లక్షలు వసూలు చేసి బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. లింగస్వామి చిన్న కుమార్తె కార్తిక పేరు మీద ఫిక్స్ చేసి పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మద్దులపల్లి గ్రామస్తులను మండల పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలు అభినందించారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడంలో యువత కీలక పాత్ర పోషించడంతో వారిని ఆదర్శంగా తీసుకొని సహాయం చేయాలని ఆకాంక్షించారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బాధిత కుటుంబం తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చెక్ ముఖి పోటీలు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండలం లోని చెరువుమాధారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం చెకు ముకి పోటీలను నిర్వహించారు. పాఠశాల కు చెందిన మొత్తం 124 మంది విద్యార్థులు చెకమ్ముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు.వీరిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా చెకుకి యొక్క ఉద్దేశ్యం ను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండదపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉజ్వల, అరవింద కుమార్,కల్పవల్లి, వేణు,మంగేశ్వరీ, శ్రీనివాసరావు,ప్రసాద్, రంగయ్య, సత్యనారాయణ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీరోలు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## -రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి తిరుమలయపాలెం తహసిల్దార్ పీవీ రామకృష్ణ

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుమలాయపాలెం తాసిల్దార్ పీవీ రామకృష్ణ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ వైపు కుటుంబ బాధ్యతలు చూస్తూనే మరో వైపు మహిళలు వ్యాపారాల్లో రాణిస్తున్నారు. మహిళ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు బాధ్యతలు అప్పగించింది. మండల వ్యాప్తంగా ఐకేపీ ఆధ్వర్యంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తూ లాభాల బాట పడుతున్నారు.తమకు సాధ్యం కానిది లేదనే రీతిలో ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గురువారం రైతులను సమన్వయం చేసు కుంటూ సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో రవాణా చేశారు. అన్నదాతల డబ్బులు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు మండలంలోని 9 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8 కొనుగోలు కేంద్రాల్లో సన్న ఓట్లు మాత్రమే కొనుగోలు చేస్తారు అని పాతర్లపాడు లోని ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద లావు రకం మరియు సన్నరకం కొనుగోలు చేస్తారని ధాన్యంను క్వింటాలుకు లావు రకముకు రూ 2,300 మరియు సన్న రకముకు 2 ,320 చొప్పున ప్రభుత్వంవారు (కనీస మద్దతు ధరకు) కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు వారి పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే, పంట కోసిన తర్వాత, సేకరించుటకు ముందు, ధాన్యవ ును శుభ్రం చేసి ఆరబెట్టాలని మరియు ధాన్యం యొక్క నాణ్యత ప్రమాణాలపై మరియు ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించరు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి ఏపీఎం అలివేలుమంగ ఏఈఓ రమేష్ సీసీ బండ్ల నాగేష్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి కమటం లక్ష్మణ్ గుండా రఘురాం రెడ్డి ఉప్పల శ్రీనివాసరెడ్డి కంచర్ల సత్యనారాయణ రెడ్డి ఉండ శ్రీనివాస్ రెడ్డి లింగమల్ల వీరయ్య వివో ఏలు మాధురి శ్రీలత కృష్ణకుమారి నవిల ఉమా సమైక్య తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో మండలానికి 2500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

## - బి ఎస్ పి డిమాండ్

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలానికి 2500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి కేటాయించాలని బీఎస్పీ జిల్లా నాయకులు వెన్నె బోయిన రమేష్ పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు డిమాండ్ చేశారు గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం కూసుమంచి మండలం లోని క్యాంపు కార్యాలయం లో గౌరవనీయులు రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మండల అధికారు ల తో మరియు మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్త ల తో జరిగిన సమావేశం చెప్పిన అంశాలు ఎంత పెద్ద నాయకుడైనా మన స్వర్గలు పక్కన పెట్టి నిస్వార్థంగా నిరుపేదలకు ఇందిరమ్మ గృహాల నిర్మాణ లబ్దిదారుల ఎంపికలో పార్టీలకు కులాలకు అతీతంగా కేటాయించాలి అన్న వారి మాటలను స్వాగతిస్తూ వారికి ధన్యవాదాలు తెలుపుతూ .వారు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం లో లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఆకాంక్షించారు, ఈ మాటలు కూడా వాస్తవ రూపంలో.ఫిల్డ్ లో జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని,అలాగే మంత్రిగారు చెప్పినట్లుగా 3500 ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి కాకుండా ,మండల ానికి 2500 చొప్పున నియోజకవర్గానికి మొత్తం పదివేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, అలాగే ప్రభుత్వం ఏదైతే నిర్ణయించిందో ఇళ్ల నిర్మాణానికి ఇస్తానన్న అమౌంట్ ఐదు లక్షలు కాకుండా ఇప్పుడున్న రేట్లకు అనుకూలంగా ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు పెంచే ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మంత్రి ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన లబ్దిదారులను ఎంపిక చేసి, ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి అని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ట్రెసరరీ ఎన్నబోయిన రమేష్ యాదవ్ ,పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వర రావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే , నల్లగట్టు శంకర్,పల్లెల రాజేంద్ర ప్రసాద్, మట్టే బాలరాజు, పోలే పొంగు శ్రీకాంత్, పోలే పొంగు నాగరాజు, కొమ్ము కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువ మరమ్మతులు ప్రారంభం

## -కాలువ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు కొండపర్తి. సురేష్

కూసుమంచి,సూర్య మేజర్ న్యూస్ :-





పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం, కూసు మంచి, ఖమ్మం రూరల్ , మండలాల్లో వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎస్సారెస్పీ కెనాల్‌కు రాణి కన్స్ట్రక్షన్స్ సొంత నిధులతో మరమ్మతులు పనులు ప్రార ంభించారు . కాలువలో పేరుకుపోయిన పూడిక తీయిం చడంతో పాటు వరదతో గండి కొట్టుకు పోయిన కాలువ గట్లు మరమ్మతులు వంటి పనులను చేయిస్తున్నారు. చేగమ్మ నుండి కొండాపురం వరకు గల ఈ కాలువ మరమ్మతు పనులను ఎస్ ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు రైతులతో కలిసి దగ్గరుండి చేయిస్తున్నారు. ఈ కాలువ మరమ్మతు పనులు పూర్తయితే రబీ సీజన్‌లో ఆయకట్టుకు గల ప్రతి ఎకరాకు సాగు నీరు పుష్కలంగా అందుతుందని, పంటలకు ఇబ్బంది ఉండదని రైతులు పేర్కొన్నారు. ప్రతిఏటా సాగునీరు అందక పలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఈ కాలువ మరమ్మతులతో రైతుల ఇబ్బందులు తొలగి పంటలకు పుష్కలంగా సాగునీరు అందుతుందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం కాలువ అభివృద్ధి పనులను పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు కొండపర్తి.సురేష్ ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల సమావేశాన్ని విజయవంతం చేయండి- తిగుళ్ల శ్రీనివాసరావు

**–జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, తెలంగాణ**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దివ్యాంగ ఉద్యో గుల సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాసరావు, గురువారం ఒక ప్రకట నలో తెలిపారు.తెలంగాణ దివ్యాంగ ఉద్యో గుల సంఘం, ఖమ్మం జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశం 09. 11.2024. ఉదయం 10 గంటలకు రోటరీ నగర్ స్కూల్, ఖమ్మం నందు.నిర్వహిస్తారని దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు,ప్రమోషన్,పి ఆర్ సి,ఇతర అలవెన్స్,ఇంకా ప్రభుత్వం జారీ చేయవలసిన జీవోలు, భవిష్యత్తులో సంఘం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం జరుగుతుందని ప్రతి దివ్యాంగ ఉద్యోగి యొక్క సమ స్యలు,సలహాలు,సూచనలు సంఘం స్వీకరిస్తుందని తెలిపారు. కావున ఈ సమావేశానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున దివ్యాంగ ఉద్యోగులు హాజరై ఈ కార్యక్రమని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బదిలీ అధికారిని సన్మానించిన జియం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**
కోయగూడెం ఉపరితల గని లో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పని చేసి కార్పొరేట్ పర్చేజ్ విభాగానికి బదిలీ పై వెళుతున్న వి. శ్రీనివాసరావు ప్రాజెక్ట్ అధికారిని జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు కూడా శాలువా జ్ఞాపకతో సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడ ుతూ ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక లక్ష సాధనకు, రక్షణతో కూడిన ఉత్పత్తికి, కోయగూడెంలో వారు అందించిన సేవలు ప్రశంసనీయమని, శ్రీనివాస్ రావు ఇక్కడ పనిచేసిన భవిష్యత్తులో కూడా ఇదే పనితీరు కనబరిచి కంపెనీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎజియం ఐడి గిరిధర్ రావు, ఏరియా ఇంజనీరింగ్ నరసింహ రాజు,జేకే ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు, డిజియం సివిల్ రవి కుమార్, ఇతర అధికారులు దిలీప్ కుమార్, నాగరాజు నాయక్, మధు బాబు, మహేష్, నాగేశ్వరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా శ్రీ పేరెల్లి శ్రీను



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం లో జరిగిన జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిధి అధ్యాపకుల సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు జాల్ అభిజిత్ దేవ్ , రాజు రెడ్డి లు పాల్గొన్నారు.వారి సమీక్షంలో జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిధి అధ్యాపకుల సం ఘం జిల్లా అధ్యక్షులుగా పేరెల్లి శ్రీను, ఉపాధ్యక్షులుగా కొమ్మినేని వీరన్న , కోశాధికారిగా ఎస్.కె ఆఫ్రోజ్ లు ఎన్నికైనారు . అదేవిధంగా జిల్లా కార్యదర్శి కే. నవీన్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శులు సిహెచ్ రాజేష్ కుమార్, డి.కోటేశ్వరరావు , జిల్లా కోశాధికారి వి.పుల్లారావు , జిల్లా కార్యనిర్వాహక సభ్యులు కె.శైలజ , వై. శ్రీనివాసరావు , బి. కోటేశ్వరరావు, కే.వాణి, కే. శేఖర్ లను కూడా ఎన్నుకున్నారు . అనంతరం వచ్చిన జిల్లా అతిధి అధ్యాపకులు వారందరినీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో పకడ్బందీగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**






**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–**
జిల్లాలో పకడ్బందీగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎస్సీ,ఎస్టీ కేసుల పై కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహి ంచారు. సమావేశానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో పాటు ఎస్సీ, ఎస్టీ కమిషన్ జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సభ్యులనుదేశించి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు భారత రాజ్యాంగం, చట్టప్రకారం ఉన్నటువంటి హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వాలు చేస్తున్నటువంటి కృషి గురించి వివరించారు. పౌర హక్కుల దినం రోజున కేవలం ఎస్సీ, ఎస్టీ హక్కుల కోసం మాత్రమే కాకుండా వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రథమ ప్రాధాన్యత ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వాలు ఇస్తున్నాయని, 33 శాతం సబ్సిడీతో వ్యవసాయ, ఉద్యానవన శాఖల్లో పథకాలు ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకంతో పాటు, వ్యక్తిగత ఆర్థిక అభివృద్ధి కోసం పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, వంటి పథకాలు ఉన్నాయని, అధికారులు ఎస్సీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక జిల్లా కోర్టు ఏర్పాటు కోసం సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయం హైకోర్టు పరిధిలో ఉందని, జిల్లా జడ్జికి వినతిపత్రం అందిస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లా ఏర్పాటు సమయంలో అప్పటి కలెక్టర్ చుంచుపల్లి లో సేవాలాల్ ధ్యాన మందిరం ఏర్పాటుకు స్థలం కేటాయించారని, కానీ ఇప్పటివరకు కార్యచరణ రూపొందించలేదని తెలిపారు. స్పందించిన కలెక్టర్ చుంచుపల్లి తాసిల్దార్ ను పరిశీలించవలసినదిగా ఆదేశించారు. భద్రాచలం మొబైల్ కోర్టులో జడ్జి లేకపోవడం వల్ల అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, నియామకానికి తగిన చర్యలు చేపట్టాలని సభ్యులు తెలిపారు. ఈ అంశం ప్రభుత్వం పరిచయంలో ఉందని, వీలైనంత త్వరగా జడ్జి నియామకం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఏ పీ ఓ జనరల్ ఐటీడీఏ డేవిడ్ రాజు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ,జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, సిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో రమాదేవి, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఎనుమురి లక్ష్మీబాయి, చింతల రవికుమార్, లౌడియా సామ్య లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇల్లందులో జరుగు అమరులసభకు తరలిరండి- యాకుబ్ షావలి




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–**
నేడు ఇల్లందు పట్టణంలోని ఎల్లన్న భవన్ లో అమరవీరుల ఆశయ సాధన కోసం నిర్వహించే సభను విజయవంతం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఇల్లందు ఏరియా కార్యదర్శులు షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎల్లన్న భవన్లో హమాలీ కార్మికుల సమావేశం ఎలేందర్ అధ్యక్షతన జరిగింది.అనంతరం పాతబస్టాండ్ లోనీ అయితా కాంప్లెక్స్ కార్మికుల మస్టర్ అడ్డావద్ద సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాలలో టియుసిఐ నేతలు మల్లెల వెంకటేశ్వర్లు యాకూబ్ షావలి లు మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ ఇల్లందు ఎంతోమంది వీరపుత్రులకు వీరవనితలకు పురుడు పోసిందని, లెక్కలేనని త్యాగాలు వీర గాథలకు చారిత్రాత్మక ఉద్యమాలకు సాక్ష్యంగా నిలబడిందన్నారు. ప్రజలకు ఈ పోరాటాల ఫలితంగా అనేక విజయాలు హక్కులు సాధించబడ్డాయి అన్నారు.వేలాది ఎకరాల పోడు భూమిని ప్రజలు సాధించుకున్నారని తెలిపారు.ఈ విజయాలు సాధించుటకు ఎంతోమంది వీరులు వీరవనితలు తమ నెత్తురుని ధార పోయాల్సి వచ్చిందని, అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. జరిగే అమరవీరుల సభకు అత్యధిక సంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బోళ్ల సీతారాములు, బొల్లి రవి, మోటం సంపత్ బాజ్య శ్రీను,వార శ్యామ్,సందీప్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ - ఖమ్మం విద్యుత్తు ఆఫీసులో మీటింగ్ హాలు ,అదనపు గదులు నిర్మించాలి

**–సీఎండి వరుణ్ రెడ్డికి వినతి పత్రము అందజేసిన టిజియుఈఈయు – సీఐటీయూ కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యుత్ ఖమ్మం ఎస్సీ (SE) కార్యాలయములో, మీటింగ్ హాలు నిర్మించాలని , ఇరుకు గదులలో సిబ్బంది పని చేయవలసి వస్తుందని , అదనపు గదులు నిర్మించాలనీ , మధిర , కుసుమంచి , వైరా , తల్లాడ లో రెవిన్యూ కార్యాలయలు ఏర్పాటుచేసి అనేక సంవత్సరాలు గడుస్తున్న సొంత భావనాలు లేవు , వాటిలో కార్యాలయాలు నిర్మించాలని , విద్యుత్తు ఆస్తులుచాలాచోట్ల ఆక్రమణకు గురవుతున్నాయని , ఆస్తుల బౌండరీ చుట్టూ పెన్షన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది . అలాగే కార్మిక సమస్యలు పరిష్కరించాలి . వీటితో పాటు జూనియర్ లైన్మెన్లు / జూనియర్ అసిస్టెంట్లు పోస్టులు భర్తీ చేయాలని , సబ్ స్టేషన్ ల లో ఖాళీ పోస్టులు భర్తీ చేసి ఫోర్ ప్లస్ వన్ చేయాలని , అన్ యూజ్డ్ (అన్యూస్డ్ ) పోస్టులు నింపాలని , ఆర్టిజన్ కన్వర్షన్ చేయాలని , పీస్ రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని , సంస్థలో మ్యూచువల్ / రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్లు చేయాలని , జూనియర్ అసిస్టెంట్ , సీనియర్ అసిస్టెంట్ , జేఏవోలకు ట్రైనింగ్ ఇప్పించాలని కోరుతూ విద్యుత్ శాఖ సీఎండి వరుణ్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .